

నీ అద్దం నిన్ను ప్రశ్నించకముందే సమాధానం వెతుక్కో..

- శ్రీశ్రీ


REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 92 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (01-05-2022) | పేజీలు : 12


## రుయా దయనీయ ఘటనకు

# ప్రభుత్వమే కారణం

- కరోనా సమయంలో ఆక్సిజన్ కొరతతో రోగులు చనిపోయారు
- విద్యుత్ కోతలతో కడప రిమ్స్‌లో మరణాలు
- ఎవరో ఒక వైద్యుణ్ణి సస్పెండ్ చేసి చేతులు దులుపేసుకుంటున్నారు
- జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్

**తిరుపతి, (జనస్వరం) :** తిరుపతి రుయా ఆసుపత్రిలో చోటు చేసుకున్న దయనీయ ఘటన అమానవీయమైనది. కడప జిల్లా చిట్వేలుకి చెందిన నరసింహా కుమారుడు జసవ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ రుయాలో చనిపోయాడు. ఉచిత అంబులెన్స్ సేవలు ఆపేయడం వల్ల నరసింహా తన బిడ్డ మృతదేహాన్ని తీసుకువెళ్ళడానికి పడిన కష్టం, వేదన దృశ్యాలు చూశాను. ప్రైవేటు అంబులెన్సు ఆపరేటర్లు డిమాండ్ చేసినంత డబ్బులు ఇవ్వలేక.. చనిపోయిన తొమ్మిదేళ్ళ బిడ్డను భుజంపైన వేసుకొని 90 కి.మీ. బైక్ మీద వెళ్లిన ఆ ఘటన కలచి వేసింది. బిడ్డను కోల్పోయిన నరసింహా కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. ఈ ఘటనకు విధుల్లో ఉన్న ఓ వైద్యుణ్ణి సస్పెండ్ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకొంటోంది. డ్యూటీలో ఉండే



మెడికల్ ఆఫీసర్స్ వైద్యం చేయాలా? అంబులెన్సులు పురమాయించాలా? ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ విభాగం పటిష్టం చేయకపోవడం వల్లే ఇలాంటివి జరుగుతున్నాయి. ఈ ఒక్క ఘటనే కాదు - రుయా ఆసుపత్రిలోనే కరోనా సమయంలో ఆక్సిజన్ లేకపోవడంతో 30 మంది మృత్యువు బారినపడ్డారు. కడప రిమ్స్‌లో విద్యుత్ కోతలతో పిల్లలు మృతి చెందారు. వరుసగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యపరమైన మౌలిక సదుపాయాలు కొరత గురించే నర్సీపట్నంలో ప్రభుత్వ వైద్యులు డా. సుధాకర్ బలంగా మాట్లాడితే వేధించారు. ఆ వేదనతోనే ఆ డాక్టర్ చనిపోయారు. ఈ సంఘటనలు ప్రభుత్వ వైఫల్యాన్ని చూపిస్తున్నాయి. ప్రభుత్వ తీరు వల్లే మాఫియా జులుం చూపిస్తోంది. ఎక్కడో వెనకబడ్డ రాష్ట్రాల్లో రుయాలో చోటు చేసుకున్న ఘటనలు గురించి చదివే వాళ్ళం. ఇప్పుడు రాష్ట్రంలో కూడా చోటు చేసుకుంది. ప్రభుత్వం వైద్య రంగం మీద ఏపాటి శ్రద్ధ చూపుతుందో తెలుస్తోంది. కన్నవారి కడుపు కోత అర్థం చేసుకోలేని స్థితికి ఆసుపత్రుల చుట్టూ ఉండే మాఫియాలు తయారయ్యాయి. వాటిపైనా, వారిని పెంచి పోషిస్తున్న వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పోలీస్ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారు

- జీతభత్యాల మీద ఆధారపడిన ఉద్యోగులను వేధిస్తున్నారు
- రైతు కన్నీరు తుడవ లేక రగడ సృష్టిస్తున్నారు
- వైసీపీ ప్రభుత్వ పాలనలో వైఫల్యాలు కప్పిపుచ్చడానికి ప్రజలు మధ్య విభేధాలు ప్రేరేపిస్తున్నారు
- జనసేన కోసం ఆఖరి శ్వాస వరకు జనసైనికుడిగా పని చేస్తా
- జనసేన పార్టీ పీఏసీ సభ్యులు కొణిదెల నాగబాబు



**అమరావతి, (జనస్వరం) :** శాంతి భద్రతలను పరిరక్షించడం కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పని చేస్తున్న పోలీస్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చెయ్యడం సమంజసం కాదని జనసేన పార్టీ పీఏసీ సభ్యులు కొణిదెల నాగబాబు స్పష్టం చేశారు. తమ సేవలకు ప్రతిఫలంగా వచ్చే జీత భత్యాల మీద ఆధారపడే ఉద్యోగులను వేధించడం మానుకోవాలని సూచించారు. రైతాంగం, ఉద్యోగులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పలు అంశాలను గురించి ప్రస్తావిస్తూ మంగళవారం విడుదల చేసారు. పోలీస్ శాఖలోని ఉద్యోగులకు గత కొన్ని నెలలుగా జీత భత్యాలు సకాలంలో అందడం లేదని తెలిసింది. సగటు పోలీస్ ఉద్యోగి కుటుంబం సభ్యుడిగా సకాలంలో జీతభత్యాలు అందకపోతే చోటు చేసుకునే సమస్యలు తెలుసునని, అవి అనుభవించాం కాబట్టే అటువంటి సమస్యలు మరొకరికి రాకూడదని ఉద్యోగస్తుల పక్షాన మాట్లాడాల్సి వస్తోందని స్పష్టతనిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో జనసేన పార్టీకి రాజ్యాధికారం అప్పజెప్పాలని, పవన్ కల్యాణ్ ని ముఖ్యమంత్రిని చేయాలనే భావన అన్ని వర్గాల ప్రజల నుంచి వ్యక్తమవుతోందని నాగబాబు పేర్కొన్నారు. జనసేన పార్టీ బలమైన నిర్మాణం కోసం

మిగతాది 2 లో ...

## రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఎక్కడ?

- మాటలు తప్ప చేతలు లేని చేతగాని ప్రభుత్వమిది
- వరుసగా మహిళలపై అఘాయిత్యాలు చోటు చేసుకుంటున్న సీబీఐ దత్తపుత్రుడిలో చలనం లేదు
- పోలీసులకు రాజకీయ అవసరాలకు వాడుకుంటూ శాంతిభద్రతలను గాలికొదిలేశారు.. సిగ్గుచేటు

**అమరావతి, (జనస్వరం) :** దిశ చట్టం చేశాం... గన్ కంటే జగన్ ముందు వస్తాడు... లాంటి మాటలు చెప్పడం తప్ప వైసీపీ పాలకులు యువతులకు, మహిళలకు ఇసుమంతైనా రక్షణ ఇస్తున్నారా? వైసీపీ పాలనలో మాటలు తప్ప చేతలు లేకపోవడం వల్లే అఘాయిత్యాలు చోటు చేసుకొంటున్నాయని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం తుమ్మపూడి గ్రామంలో వివాహితపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టి హత్య చేసిన ఘటన బాధాకరమన్నారు. కొల్లూరు మండలం చిలమూరులోనూ పట్టపగలే ఓ మహిళ హత్యకు గురవ్వడం దురదృష్టకరం. విజయవాడలో మానసిక పరిపక్వత లేని యువతిపై సర్వజనాసుపత్రిలో చోటు చేసుకున్న ఘటన, తిరువూరులో ఇంటర్ విద్యార్థినిపై వాలంటీర్ భర్త వేధింపులాంటివి మరువక ముందే గుంటూరు జిల్లాలో అత్యాచారాలు, హత్యలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరుసగా మహిళలపై అత్యాచారాలు, వేధింపులు జరుగుతున్నా సీబీఐ దత్తపుత్రుడిలో చలనం లేదని ఎద్దేవా చేశారు. మహిళల రక్షణ విషయంలో పాలకులకు చిత్తశుద్ధి లోపించడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది... ఇలాంటి దారుణాలకు ఒడిగట్టేవారికి భయం అనేది లేకుండా పోయిందన్నారు. చట్టాలు చేశాం, యాప్ తెచ్చాం అని ప్రకటనలు మాత్రమే చేసే చేతగాని ప్రభుత్వం వల్ల ఆడబిడ్డలకు ధైర్యం కలగడం లేదన్నారు. ముఖ్యమంత్రి ఇంటికి సమీపంలో కృష్ణా నది

మిగతాది 2 లో ...

## వైసీపీ పాలకుల్లో ‘జనసేన భయం’

- జనసేన ప్రభంజనాన్ని తట్టుకోలేక విమర్శలు
- రైతు భరోసా యాత్రపై అంబటి, గుడివాడ అమర్నాథ్ విమర్శలు సిగ్గు చేటు
- మీ నీచ చరిత్ర ఆంధ్ర ప్రజలకు తెలుసు
- అత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాలకు జనసేన అండ
- మూడేళ్ల జగన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ సర్వనాశనం
- మీడియాతో ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్

**ప్రకాశం (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన కౌలు రైతు భరోసా యాత్రపై వైసీపీ పాలకులు విమర్శలు చేయడం సిగ్గు చేటని జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ధ్వజమెత్తారు. పవన్ కల్యాణ్‌పై మంత్రి అంబటి రాంబాబు, గుడివాడ అమర్నార్థ విమర్శలు చేయడం సరికాదని, వారి నిజ స్వరూపం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలుసని, ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని విమర్శించారు. సోమవారం ఒంగోలులోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రియాజ్ మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం 2019 నుండి రాష్ట్ర వ్యాప్తంగా అప్పుల బాధ తట్టుకోలేక చనిపోయిన కౌలు రైతుల కుటుంబాల్లో మనోధైర్యం నింపేందుకు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కౌలు రైతు భరోసా యాత్రకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రతీ జిల్లాలో చనిపోయిన కౌలు రైతు

మిగతాది 2 లో ...

# ప్రతి నీటి బొట్టు.. బంగారమే పొదుపుగా వాడుకుందాం

## ఎడిటోరియల్



నీటిని పొదుపుగా వాడేవారు ధనాన్ని కూడా పొదుపుగా వాడుతారట! నీటిని దుబారా చేసే వారు డబ్బును కూడా అలానే దుబారా చేస్తారట. ఈ భూమి మీద లబిస్తున్న మొత్తం నీటిలో 97 శాతానికి పైగా సముద్రజలం. అది ప్రాణులకు ప్రత్యక్షంగా ఉపయోగపడేది కాదు. మరో రెండు శాతానికి పైగా మంచు రూపంలో ఉంది. మిగిలిన ఒక్క శాతంకన్నా తక్కువే ప్రాణులకు పనికివచ్చేది. అదే మంచినీరన్న మాట! ఇప్పుడా మంచినీటికి పెద్ద ముప్పు ఏర్పడింది. అధిక జనాభా తదితర వాస్తవాల వల్ల నీటి వినియోగం పెరిగి చాలీచాలని పరిస్థితి ఒకటైతే, దారుణమైన కాలుష్యం మరొకటి! వాతావరణం కాలుష్యం పెరిగి మంచుమీద ఒత్తిడి మొదలైంది. భూగోళం మీది సమతుల్యానికి మంచు కూడా ఒక ఆధారం. అది కాస్తా కరిగిపోతే, జలప్రళయం సంభవించి నేల తుడిచిపెట్టుకు పోతుంది. నీరే మన జీవనానికి ఆధారం. నదీ పరివాహక ప్రాంతాలలోనే నాగరికత, సంస్కృతీ అభివృద్ధి చెందటం మనకు తెలిసిన విషయమే! నీరు మనకు ఆహారం. నీరే మనకు ఆధారం. రవాణా వ్యవస్థకు కూడా మనం నీటిని వాడుకుంటున్నాం. నీటి కోసం జరుగుతున్న ఉద్యమాలను చూస్తున్నాం. రాబోయే కాలంలో వచ్చేవి 'జలయుద్ధాలే'! ప్రకృతితో ఇకనైనా పరిహాసాలు ఆపేసి, ప్రకృతి వనరులను అతి పవిత్రంగా చూసుకోవటం నేటి మన తక్షణ కర్తవ్యం. అడవులను ఆక్రమించుకుంటున్నాం. స్మశానాలను ఆక్రమించుకుంటున్నాం. చెరువులు ఇతర జలాశయాలను నగరాల్లో ఎప్పుడో ఆక్రమించారు హిరణ్యాక్షుడివర ప్రసాదులు! నిజం చెప్పాలంటే మనమే నీటిని తరిమివేసాం. చాలా నదులు అంతర్ధానం అయిపోయి, అంతర్వాహినులుగా ఉన్నాయి. వాటిలో మన రాష్ట్రంలోని శ్రీ కాళహస్తిలోని సువర్ణముఖి నది ఒకటి.

ఇటువంటి నదులు మనదేశంలో షుమారు 50కి పైగా ఉన్నాయని అంచనా! భూమిలోకి వెళ్ళిపోయిన ఆరావళీ పర్వత ప్రాంతాలలో శుష్కించిపోయిన అయిదు నదులను బతికించిన 'జలబ్రహ్మ' జలభాష, ఘోషను అర్థం చేసుకోగల మహామనీషి, రామన్ మెగసెసే అవార్డ్ గ్రహీత, తరుణ్ భారత్ సంఘ్ అధినేత అయిన శ్రీ రాజేంద్రసింగ్‌ను గురించి మనలో ఎంతమందికి తెలుసు? క్షామపీడిత గ్రామసీమలకు నీటిని రప్పించి సస్యశ్యామలం చేసిన జలదాత ఆ మహానుభావుడు! ఆయన స్ఫూర్తితో తెలుగులో 'జలగీతం' అనే 110 పుటల దీర్ఘ కవితను (తెలుగులో వచ్చిన మొదటి దీర్ఘ కవిత ఇదే!) అద్భుతంగా వ్రాసి ఎందరినో ఉత్తేజపరచిన డాక్టర్. యన్. గోపి గారు. మనకు రోజుకి కనీసం 30–50 లీటర్ల పరిశుభ్రమైన, సురక్షితమైన నీరు అవసరం. కానీ ఇప్పటికీ 88. 4 కోట్ల మంది (884 మిలియన్ల మంది) ప్రజలకు సురక్షితమైన నీరు అందుబాటులో లేదు. వేసవి వస్తోందంటేనే భయమేస్తోంది. నీటి కొరత దడ పుట్టిస్తుంది. బిందెలతో బారులు తీరే జనాలు కనిపిస్తారు. నీరు లభించని ప్రాంతాలలో ఎదురయ్యే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. భూమి ఏర్పడినప్పుడు ఎంత నీరు ఉందో ఇప్పుడూ అంతే ఉంది. పెరగడం కానీ తరగడం కానీ కాలేదు. కానీ ఆ నీటిని వాడుకునే వారి జనాభా మాత్రం విపరీతంగా పెరిగిపోయింది. అందుకే ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది నీటి కోసం కటకటలాడుతున్నారు.

ఉన్న మంచినీటిని మనం పొదుపుగా వాడకపోగా కలుషితం కూడా చేస్తున్నాం. ప్రపంచంలో 500కు పైగా మంచినీటి నదులు కలుషితమైపోయాయి. ప్రపంచంలో భారీ యుద్ధాల్లో చనిపోయిన వారి కన్నా, కలుషిత నీటి వల్ల మరణించిన వారే ఎక్కువ. ఏడాదికి 40 లక్షల మంది కలుషిత నీరు తాగి చనిపోతున్నారు. ఒక కిలో బియ్యాన్ని పండించడానికి 5000 లీటర్ల నీరు అవసరమవుతుంది. అరకిలో కాఫీ తయారవడానికి 11, 000 లీటర్ల నీరు అవసరం. కార్పొరేట్ కంపెనీలు ఆరోగ్యానికి హాని కలిగించే శీతల పానీయాల కోసం వృథా చేస్తున్న మంచినీటికి ఇక లెక్కే లేదు. కొన్ని రాష్ట్రాలు ఈ శీతల పానీయాలను నిషేధించాలని కూడా చూస్తున్నాయి. ప్రపంచ జనాభాలో భారత్ జనాభా 16 శాతంగా ఉంది. కానీ ప్రపంచ నీటి వనరుల్లో భారత నీటి వనరులు కేవలం నాలుగు శాతంగానే ఉన్నాయి. ప్రస్తుతమున్న వెయ్యి మిలియన్ల జనాభాకు తలసరి నీటి లభ్యత సంవత్సరానికి ఒక్కో వ్యక్తికి 1. 170 క్యూబిక్ మీటర్లుగా ఉంది. తీవ్రంగా ఉన్న నీటి కొరత అవసరాలకు వాడుకునే వారి మధ్య ఘర్షణలకు దారి తీస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సమీప భవిష్యత్తులో నీటి యుద్ధాలు ఖాయమని నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. మన దేశంలో మాత్రం ఇప్పటికే నదీ జల వివాదాలు తలెత్తుతున్నాయి. జల వివాదాలకు పెరుగుతున్న నీటి వినియోగమే ప్రధాన కారణం. వర్షాలు తగ్గడం, నదీ ప్రవాహంలో తేడా, అనుమతులు లేకుండా డ్యాముల నిర్మాణానికి ప్రయత్నించడం మరి కొన్ని కారణాలు. 2050 నాటికి బ్రహ్మపుత్ర, బారక్, తపతి నుంచి కన్యాకుమారి వరకు పశ్చిమ దిశలోకి ప్రవహించే నదుల్లో మాత్రమే తగినంత నీరు ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. నీటి విలువను తెలిపే పవర్ పాయింట్ ప్రజంటేషన్ ను మరో మహామనీషి, మన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంతయారు చేసి ఎప్పుడో ప్రజెంట్ చేసారు.కానీ మనమే పట్టించుకోలేదు. వాటిని పట్టించుకోలేదు.

భారతదేశ చరిత్రలో మునుపెన్నడూ లేనంతటి తాగునీటి ఎద్దడి ఏర్పడింది. దేశంలో సుమారు 60 కోట్ల మందిని తాగునీటి కొరత తీవ్రంగా పీడిస్తోంది. ఇది ఇక్కడితో ఆగిపోలేదని, ముమ్ముందు సమస్య మరింత తీవ్రం కానుందని నీతి ఆయోగ్ తన తాజా నివేదికలో వెల్లడించింది. దేశంలోని 24 రాష్ట్రాల్లో పరిశీలన జరిపి నీతి ఆయోగ్ ఈ విషయం వెల్లడించింది. అంతేకాదు.. 21 నగరాలు తాగునీటి విషయంలో పెను ప్రమాదం అంచున ఉన్నాయని హెచ్చరించింది. ఆయా నగరాల్లో తాగునీటి అవసరాలు రోజురోజుకీ పెరుగుతుండగా అక్కడి భూగర్భ జలాలు మాత్రం అంతకంటే వేగంగా అడుగంటుతున్నాయని తేల్చింది. ఇదే పరిస్థితి కొనసాగితే ఆ 21 నగరాల్లో 2020 నాటికి భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోతాయని హెచ్చరించింది. నీటి ఎద్దడి ప్రభావం వల్ల ఆహార భద్రతకు ముప్పు కలగొచ్చని నీతి ఆయోగ్ చెప్పింది.

దేశంలో వినియోగమయ్యే నీటిలో 80 శాతం వ్యవసాయానికే ఉపయోగిస్తుండడంతో నీటి కొరత ప్రభావం ఆహార ఉత్పత్తులపైనా పడనుంది. దేశంలోని అనేక నగరాలు, పట్టణాలు ఏటా వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొంటుంటాయి. ఇంటింటికీ తాగునీటి సరఫరా చేసేలా సువ్యవస్థీకృతమైన ఏర్పాట్లు లేకపోవడం వల్ల ఏటా ఈ పరిస్థితి తప్పడం లేదు. వేసవి వచ్చిందంటే పబ్లిక్ కుళాయిలు, వీధుల్లోకి వచ్చే నీళ్ల ట్యాంకర్ల వద్ద బిందెలతో బారులు తీరడం సర్వసాధారణమైపోయింది. ప్రభుత్వం అరకొరగా సరఫరా చేసే నీరు చాలక ప్రయివేటు ట్యాంకర్లనూ ఆశ్రయిస్తుంటారు. ఇక గ్రామాల్లో అయితే స్వచ్ఛమైన తాగునీరు దొరక్క ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోందని.. దేశవ్యాప్తంగా ఏటా 2 లక్షల మంది అపరిశుభ్రమైన నీరు తాగడం వల్ల రోగాలకు గురై మరణిస్తున్నారని ఈ నివేదిక వెల్లడించింది. మరోవైపు పట్టణాలు, నగరాలు విస్తరిస్తుండడంతో పట్టణాల్లోని జలవనరులపై మరింత భారం పెరుగుతోంది. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం 2030 నాటికి దేశంలో తాగునీటి సరఫరా కంటే అవసరం రెండింతలు ఉంటుందని అంచనా. అంతే కాదు.. నీటి కొరత కారణంగా దేశ స్థూల దేశీయోత్పత్తిలో 6 శాతం తగ్గుదల నమోదు కావొచ్చని అంచనా వేసింది. అయితే, జలయాజమాన్యం విషయంలో కొన్ని రాష్ట్రాలు మిగతా రాష్ట్రాల కంటే మెరుగైన స్థితిలో ఉన్నాయి.

నీతి ఆయోగ్ జలయాజమాన్య సూచిలో గుజరాత్ ప్రథమ స్థానంలో నిలవగా.. మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. అధ్యయనం చేసిన 24 రాష్ట్రాల్లో 15 గత ఏడాది కంటే కొంత ప్రగతి సాధించాయి. మరోవైపు జలయాజమాన్యం విషయంలో అట్టడుగున ఉన్న ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, బిహార్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లోనే దేశ జనాభాలో సుమారు సగం మంది నివసిస్తుండడం ఆందోళనకర అంశం. అంతే కాదు.. వ్యవసాయ ఉత్పాదకతా ఈ రాష్ట్రాల్లోనే ఎక్కువ. ఇలాంటి రాష్ట్రాలు జలయాజమాన్యంలో వెనుకబడడంపై నీతి ఆయోగ్ నివేదిక ఆందోళన వ్యక్తంచేసింది.జల వినియోగం, యాజమాన్యం విషయంలో కుటుంబాలు, పరిశ్రమలకు సంబంధించిన కచ్చితమైన సమాచారం అందుబాటులో లేకపోవడంతో ప్రభుత్వాలు ఈ పరిస్థితిని చక్కదిద్దడంలో ఇబ్బంది పడుతున్నాయని నీతి ఆయోగ్ అభిప్రాయపడింది.

ప్రభుత్వాలు ఇలా ఆలోచించకపోవటం వల్లే సహజ వనరు అయిన నీరు ఇప్పుడు వ్యాపార వస్తువుగా మారింది. డబ్బున్నవాళ్లకు కావాల్సి నంత దొరుకుతోంది. పేదలు కిలో మీటర్ల దూరం నుంచి తెచ్చుకోవాల్సి న పరిస్థితి తలెత్తింది. నీటిని పొదుపు చేస్తే సమాజానికి మేలు చేసినట్లే. ప్రకృతి ఇచ్చిన సంపద, వరం నీరు. అంత విలువైన నీటిని వృథా చేయటం ఒక విధంగా పాపం. నీరు సమృద్ధిగా ఉంటే సాగు బాగుంటుంది. కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు, ధాన్యం బాగా పండుతాయి. అందరికీ పని, ఆహారం దొరుకుతాయి. డబ్బు సంపాదిస్తారు. ఇలా చెప్పుకుంటూ పోతే నీటి ఉపయోగాలెన్నో. నీటికి సహజ వనరులైన చెరువులను, సరస్సులను, నదులను మనం సంరక్షించుకోవాలి. వ్యర్థాల నిర్వహణలో లోపాలు, పెరుగుతున్న రసాయన ఎరువుల, కల్తీ పురుగు మందుల వాడకంతో భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి.

బీహార్, పశ్చిమ బెంగాల్ లలో భూగర్భ జల మట్టాలు పూర్తిగా తగ్గిపోయాయి. ఫలితంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసే వీల్లేక కుటుంబాలతో కలిసి నగరాలకు వలస వెళ్తున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే రానున్న రోజుల్లో నీటి కోసం యుద్ధాలు జరిగే ప్రమాదం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా 500కు పైగా మంచినీటి నదులు కలుషితమయ్యాయి. భారీ యుద్ధాల్లో చనిపోయిన సైనికుల కన్నా కలుషిత నీరు తాగి మరణించినవారే ఎక్కువంటే అతిశయోక్తి కాదు. ఏడాదికి 40 లక్షల మంది కలుషిత నీరు తాగి మృత్యువాత పడుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది.

**"జలం మన బలం. నీటిని వృథా చేయకండి. నీటిని వృథాచేస్తే ఆఖరికి 'కన్నీరు'కూడా కరువవుతుంది!"**

Source : అక్కడక్కడా అంతర్జాలంలో సేకరించినది.

# పోలీస్ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారు

**(మొదటిపేజీ తరువాయి)**

తన చివరి శ్వాస వరకు జన సైనికుడిగా పని చేస్తానని స్పష్టం చేశారు. జనసేన పార్టీ నిర్మాణం కోసం రాష్ట్రంలోని ఏ ప్రాంతానికి రావడానికైనా సిద్ధంగా ఉన్నానని, జనసైనికులు, వీర మహిళలు ఆత్మ విశ్వాసం కోల్పోవద్దని, ఏ విధమైన బెదిరింపులకు, ప్రలోభాలకు లొంగొద్దు అని పిలుపునిచ్చారు. ఇక నుంచి నేను ప్రతీ జన సైనికుడికి, వీర మహిళకు అందుబాటులో ఉంటానని అత్యవసర సమయాల్లో అవసరం అనుకుంటే నన్ను సంప్రదించవచ్చనే ధైర్యానిచ్చారు.

**- అవినీతి, అరాచకాలను కప్పిపుచ్చడానికే వైసీపీ రగడ**

ప్రజా సమస్యలు, రైతాంగం కష్టాల గురించి మేము మాట్లాడుతుంటే వ్యక్తిగత జీవితాల గురించి ఆరోపణలు చేస్తున్నారు.. ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమవుతున్న తీరును, ప్రజా ప్రయోజన వ్యవహారాల్లో వైసీపీ ప్రభుత్వం అసమర్ధతను కప్పిపుచ్చడానికే వైసీపీ మంత్రులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ గురించి దుర్భాషలాడుతున్నారన్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వం అవినీతి, అరాచకాల వైపు ప్రజలు దృష్టి పెడితే తమ బండారం బయట పడుతుందని ప్రజల దృష్టి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీదకు మరల్చే విధంగా, సీఎం, ఆయన అనుచర మంత్రి గణం చేస్తున్న ప్రయత్నాలకు సరైన సమయంలో సమాధానం చెప్తామన్నారు. తమను కాపాడుకుంటారు అని మిమ్మల్ని నమ్మి ప్రజలిచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని స్పష్టం చేశారు. పరిపాలనలో లోటుపాట్లను పట్టించుకోకుండా కేవలం పవన్ కల్యాణ్ మీద పడి మొరుగుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. పవన్ కల్యాణ్ జీవితం తెరిచిన పుస్తకమని అందరికీ తెలిసిందే.. ప్రజా జీవితం కోసం, ప్రజా చైతన్యం కోసం, ప్రజలతో మమేకమై పని చేస్తున్న పవన్ కల్యాణ్ గురించి మాట్లాడడం వైసీపీ అహంకారానికి నిదర్శమన్నారు. వ్యక్తిగత జీవితంపై దాడి చేస్తే భయపడి పోతారు, అప్పుడు మనల్ని ప్రశ్నించే వారు, ఎదురించే వారే ఉండరూ అని అనుకుంటున్నారేమో.. ఆ రోజులు పొయ్యాయని నాగబాబు హితవు పలికారు.

# వైసీపీ పాలకుల్లో 'జనసేన భయం'

**(మొదటిపేజీ తరువాయి)**

కుటుంబాలను ఓదారుస్తూ, కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఈ యాత్రలో ప్రజల నుండి జనసేనకు వచ్చే ప్రజా ఆదరణను చూసి ఓర్చుకోలేని రాష్ట్ర నీటి పారుదల శాఖామంత్రి అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్ లు విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. అంబటి రాంబాబు చీకటి పడితే రాసలీల రాంబాబుగా అవతారమెత్తుతాడన్నారు. అలాంటి రాంబాబు పవన్ కళ్యాణ్ జీవితాన్ని బయోపిక్ తీయాలని విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దమ్ము ఉంటే పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారో బహిరంగంగా చెప్పాలని ప్రశ్నించారు. అంతే కాని ప్రతిపక్షం పై నోరు పారేసుకుంటే మర్యాదగా ఉండదని షేక్ రియాజ్ హెచ్చరించారు. మరో వ్యక్తి గుడివాడ అమర్ నాథ్ జీవితం గురించి అందరిని తెలుసు అన్నారు. వారి కుటుంబం గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిదన్నారు. పవన్ కల్యాణ్ మూడు పెళ్లిళ్ళు చేసుకున్నాడని పదే పదే విమర్శలు చేయడం సరికాదన్నారు. మూడేళ్ళ జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి కాని, ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రం సర్వనాశనం అయ్యిందన్నారు. జగన్ రెడ్డి పాలనలో అప్పులు బాధ తప్పుకోలేక చనిపోయిన కౌలు రైతు కుటుంబాలకు జనసేన అండగా నిలుస్తుంటే, అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడం ఎంత వరకు సబాబు అన్నారు. ప్రజలంతా చూస్తున్నారని, 2024లో జనసేన గెలుపును ఎవ్వరు ఆపలేరని వైకాపాకు స్పష్టంగా అర్ధమైయ్యిందన్నారు. అందుచేతనే జనసేనపై పాలకులు విమర్శలు గుప్పిస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్, ప్రకాశం జిల్లా కార్యదర్శులు కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఎక్కడ?

**(మొదటిపేజీ తరువాయి)**

ఒడ్డున గతేడాది జులైలో సామూహిక అత్యాచారం చోటు చేసుకొంటే ఇప్పటికీ ఓ నిందితుణ్ణి పట్టుకోలేదని, గుంటూరు జిల్లా మేడికొండూరులోనూ సామూహిక అత్యాచారం జరిగితే పోలీసుల స్పందన, నిందితులను అదుపులోకి తీసుకోవడంలో జాప్యం చూస్తే - వ్యవస్థను ఈ పాలకులు ఎలా గాడి తప్పించారో అర్ధం అవుతోందన్నారు. వైసీపీ ప్రభుత్వం పోలీసు శాఖను తమ రాజకీయ అవసరాలకు వాడుకుంటూ శాంతిభద్రతలు గాలికొదిలేసిందని తెలిపారు. వైసీపీ ఫ్లెక్సీలు చిరిగితే స్కూలు పిల్లలను పోలీస్ స్టేషన్లో కూర్చోపెట్టే స్థితికి ఆ శాఖను, దిగజార్చిందన్నారు.

ఆంధ్రప్రదేశ్ పోలీ సులకు జాతీయ స్థాయిలో అవార్డులు వచ్చాయని చెప్పుకోవడం వల్ల ఏమిటి ప్రయోజనం? అని సూటిగా ప్రశ్నించారు. ఆడబిడ్డలకు రక్షణ కల్పిం చి... అఘాయిత్యాలకు పాల్పడేవారిపై కఠిన శిక్షలు పడేలా కేసులు నమోదు చేసినప్పుడు ఆ అవార్డుల కు విలువ ఉంటుందన్నారు.

## రుయా హాస్పిటలా? లేక వైసీపీ కార్యాలయమా?

**- తిరుపతి రుయా హాస్పిటల్లో సోమవారం జరిగిన సంఘటన చాలా బాధాకరం**

**- తిరుపతి జనసేనపార్టీ ఇంఛార్జ్ కిరణ్ రాయల్**



**తిరుపతి, (జనస్వరం) :** రుయా హాస్పిటల్లో ఉచిత అంబులెన్సుల సర్వీసులు ఉన్నప్పటికీ వారు ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్లతో కలిసి బాధిత పేషెంట్ల వద్ద నుంచి భారీగా నగదు వసూలు చేస్తున్నారు. సోమవారం బాలుడి మృతదేహాన్ని తల్లిదండ్రులు వారి స్వగృహానికి తీసుకువెళ్లాలని ప్రాధేయపడగా వారు ప్రైవేట్ అంబులెన్స్ వారితో కలిసి వారు అడిగిన అధిక రుసుం చెల్లించలేక ఆ తండ్రి తన బిడ్డ మృతదేహాన్ని స్కూటర్ పై తీసుకు వెళ్ళడం చాలా బాధాకరమని కిరణ్ అన్నారు. రుయా హాస్పిటల్లో సంబంధిత అధికారులకు, వైసీపీ నాయకులకు ఈ దందాలో వాటాలు ముడుతున్నాయా? అని అన్నారు. ఈ ప్రైవేట్ అంబులెన్స్ ల వారి ఆగడాలను అరికట్టాలని సంబంధిత అధికారులను జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. బిడ్డ చనిపోయి బాధలో ఉన్నవారిని ఆదుకోవాలే తప్ప పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడడం ఎంతవరకు సమంజసం అని, ఇలాంటి చర్యలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, ఇలానే కొనసాగితే జనసేన పార్టీ తరపున పెద్ద ఎత్తున నిరసనలకు దిగుతామని హెచ్చరిస్తున్నామన్నారు. పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, బాబ్జి, సుమన్ బాబు, మునుస్వామి, అమృత, కీర్తన, కోకిల, హేమ కుమార్, మనోజ్, రాజేష్, కిషోర్, సుజిత్ లు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి తాపం నుండి ఉపశమనం పొందండి

**జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు)**

**విజయనగరం, (జనస్వరం) :** ఒక్కసారిగా రాష్ట్రంలో ఎండలు విపరీతంగా పెరగడంతో, విజయనగరంలో 42వ డివిజన్, కామాక్షినగర్లో మజ్జిగ చలివేంద్రాన్ని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విపత్తుల శాఖ ఈ నెలాఖరువరకు ఎండలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించటంతో ప్రజలందరూ బయటకు వచ్చేటప్పుడు వేసవి జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే ఎక్కువగా మంచినీటితో పాటు, మజ్జిగ, పండ్ల రసాలు, నిమ్మరసం వంటి పానీయాలు తాగి వేసవినుంచి ఉపశమనం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రవిరాజ్ చౌదరి, ఎర్నాగుల చక్రవర్తి, 42వ డివిజన్ నాయకులు, వై. నల్లమరాజు, కనితి సురేష్, అప్పలనాయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# నారీస్వరం

## వైఫల్యాల బాటలో వైసీపీ ప్రభుత్వం

పోలవరం నుండీ పట్టిసీమ వరకూ, సీమ నుండీ శ్రీకాకుళం తిత్లీ తుఫాన్ వరకూ ప్రతీ వ్యవస్థలో విఫలమైన చంద్రబాబు పాలన పట్ల విసిగిపోయి, పవన్ పత్యామ్నాయం ఇస్తానన్నా నమ్మక, 151 సీట్లిచ్చి అఖ ండ మెజారిటీతో గెలిపించిన జగన్ రెడ్డి పాలన ఎలా ఉంది? ఆయన చెప్పిందేమిటీ, చేస్తుందేంటీ? మే 30, 2019 లో సీయంగా ప్రమాణ స్వీకారం చేసిన జగన్,

**మొట్టమొదట చేసిన హామీ :** "వృద్ధాప్య ఫించన్ పెంపు" ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికారంలో రాగానే ఫించన్‌ను 3000/- చేస్తానని మాటి చ్చారు. కానీ సంతకం చేసింది: ప్రతీ ఏడాది 250/- చొప్పున పెంచు కొంటూ 3000/- చేస్తానని! పాలి "ట్రిక్స్" మరి! జగన్ చెప్పినట్టుగా పెంచిన ఫించన్, 2019 లో 2250/- 2020 లో 2500/- 2021లో 2750/- 2022 మే కల్లా 3000/- కావాలి, ఇప్పుడు 2500/- మాత్రమే ఇస్తున్నారు! సీయం జగన్ చేసిన "ఫించన్ పెంపుపై మొదటి సంతకానికి" అసలు విలువే లేకుండా పోయిందా? "మాట తప్పను మడమ తిప్పను" ఉత్తుత్తి మాటలే అయ్యాయిగా! "పెన్షన్లను మూడు వేలు చేస్తానని హామీ ఇచ్చిన జగన్, ఏటా రూ.250 మాత్రమే పెంచుతానని ముందే ఎందుకు చెప్పలేద"ని పవన్ కళ్యాణ్ 2019 జూలై లోనే గట్టిగా ప్రశ్నించారు. కనీ సం, "సంవత్సరానికి 250/- ఫించను పెంపుపై మొదటి సంతకం" హామీ అమలు చేశారా అంటే.. ఆ హామీ, పావురాల గుట్టలో అడ్డంగా పేల్చేసారు!

**రెండో హామీ: మద్యపాన నిషేధం**

దశల వారీగా మద్యపాన నిషేధం అమలు చేస్తానని చెప్పిన జగన్ రెడ్డి, ఒరిజినల్‌గా చేసింది, బెల్ట్ షాపులు మూయించడం, ప్రభుత్వం చేతుల్లోకి మద్యపానం అమ్మకాలు! అధికారంలో కొచ్చాక, 2024లో సంపూర్ణ మద్యపాన నిషేదం అవ్వనిదే, ఓట్లు కూడా అడగననీ సీయం అన్నారు. కానీ, మద్యం ఆదాయం మీదే ఎక్కువగా ఆధారపడ్డ ఈ పభుత్వం, మద్యం మీద పదేళ్లలో రాబోయే ఆదాయాన్ని గ్యారంటీగా చూపించి, వేల కోట్లు అప్పు చేసేసింది. "మద్యపాన నిషేధం" అనే హామీని తుంగభద్ర వరదల్లో కలిపేసింది! 2019 జూలైలో "మద్యపాన నిషేధం చెయ్యలేరు, అమలు చెయ్యలేని హామీలు ఎందుకివ్వాలి?" అనీ పవన్ గట్టిగా ప్రశ్నిస్తే, డిప్యూటీ సీఎం నారాయణ, "మేం మద్యపాన నిషేధం చేయనిదే వచ్చే ఎన్నికల్లో ఓట్లు కూడా అడగం! ఆయన తాగే బ్రాండ్ దొరకవు, తాగి ఎక్కడ పడిపోయాడో!" అంటూ పవన్ కళ్యాణ్ పట్ల అసభ్యంగా వ్యాఖ్యానించారు! మూడేళ్లైనా మద్యపాన నిషేధం అంటూ, అమ్మల, అక్కల ఓట్ల కోసం, అమలుకాని హామీలిచ్చి మోసం చేసిన వైసీపీ నాయకులు "తాగి ఎక్కడ పడిపోయారో" అనీ సభ్యత గల మనం అడగలేం! చెప్పేదీ, చేసేదానికి పొంతన ఉండదు. పవన్ కళ్యాణ్ అందుకే అన్నారు .. "వైసీపీ మాటలకు, అర్థాలు వేరులే!"

**మూడో హామీ :** కేంద్రం మెడలు వంచైనా, ప్రత్యేక హోదా తీసుకు వస్తాం!

ఈ హామీ ముఖ్య ఉద్దేశ్యం,ఎన్ని ఎక్కువ యంపీ సీట్లు నెగ్గితే, అంత ఎక్కువగా కేంద్రాన్ని బ్లాక్ మెయిల్ చేయొచ్చని, వీలైతే తన మీదున్న కేసులు కూడా కొట్టేయించుకోవాలని" వైసీపీ నేతలు అనుకున్నట్లు ఎక్కువమంది అభిప్రాయం! నరేంద్ర మోడీకి దక్కిన అఖండ విజయం తో వైసీపీ నేతల లెక్కలు తారుమారయ్యాయి! కనీసం పొత్తైనా పెట్టుకోవాలని చూసిన వైసీపీ నేతలను ఛీ పొమ్మని, నిఖార్సైన నేత పవన్‌తో పొత్తుకు సై అనీ మోడీ ప్రభుత్వం నిర్ణయించుకుంది. వైసీపీ వాళ్లకొచ్చిన 22 యంపీ సీట్ల విలువను అమాంతం తగ్గించి, ఒక్క ఎమ్మెల్యే కూడా లేని జనసేన పార్టీతో జతకు సై అంది మోడీ ప్రభుత్వం! బ్లాక్ మెయిల్ చేద్దామనుకున్న వైసీపీ నేతలు, తామే బ్లాక్ మెయిల్ కావడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. మోడీ ప్రభు త్వం తెచ్చే ఏ బిల్లైనా, లోక్ సభ లో తానా తందానా అనీ, ఆంధ్రాలో మాత్ర ం నిప్పులు కక్కుతూన్నట్టుగా మీడియా ముందు నటిస్తున్నారు! "మెడలు వంచుతా" నన్నది ఉత్తర కుమారుడి ప్రగల్భాలేననీ, గత మూడేళుగా చూస్తూనే ఉన్నాం!

**నాలుగో హామీ:పారదర్శక పాలన**

వంద కోట్లు దాటిన ఏ టెండర్ అయినా హైకోర్టు మాజీ జడ్జీ దగ్గరకు న్యాయ సమీక్షకు వెళుతుందని, పబ్లిక్ డొమైన్‌లో వారం రోజుల పాటు రివ్యూ కోసం ఉంచుతామని చెప్పారు ! వాస్తవానికి ఎన్ని ఇలా జరిగాయి అన్నది, పబ్లిక్ ముందు ఎన్నుంచారు అన్నది మూడేళ్ల లో ఎవ్వరికీ తెలి యదు! ప్రభుత్వ జీవోలతో, వ్యక్తి మీద కోపం ఒక వ్యవస్థ మీద ఎలా చూపించాలో నేర్పించింది జగన్ ప్రభుత్వం! "వకీల్ సాబ్" సినిమా రిలీజ్‌కు ముందు రోజు రాత్రి వదిలిన జీవో, "భీమ్లా నాయక్" సినిమా వదిలిన రెండు వారాల దాకా మార్చ లేదు, పైగా సినిమా థియేటర్ల మీద ఎమ్మార్వోల నుండీ పోలీసుల దాకా, వ్యవస్థలో ఉన్న వారిని వాడుకొని, దాడి చేయించిన చరిత్ర! ఫలితంగా పదుల్లో థియేటర్లు మూత బడ్డాయి. బతా నీల రేట్లకు సినిమా టికెట్లను అమ్ముకోలేక, కరోనా తో ముందే కుదేలైన థియేటర్ల యాజమాన్యాలు, వందల్లో తమ దియేటర్లను మూసి వేశాయి. దాంట్లో పనిచేసే కార్మికులను రోడ్డున పడేసాయి! ఇదంతా కేవలం, ఒక్క వ్యక్తి మీద కోపంతో!! దారుణమైన విషయం ఏంటంటే, జీవోలను పబ్లిక్ డొమైన్ నుండీ పూర్తిగా తొలగించడం! పారదర్శక పాలన అన్నది ఒట్టి భ్రమే అనీ, అధికారాన్ని అడ్డం పెట్టుకొని క్విడ్ ప్రో కో కేసుల్లో 16 నెలలు జైలు శిక్ష అనుభవించి బయటకొచ్చిన జగన్ గారి నుండీ ఇలాంటివి ఎంతమాత్రం ఆశించకూడదు అనీ ప్రజలకు మరోసారి తెలిసి వచ్చింది! ప్రజలు చూడాల్సిన అతి ముఖ్య మైన జీవోల పేరుతో ఎవరెవరికి ఏమేం కేటాయించుకున్నారు అన్నది ఆ యేసు క్రీస్తు కే ఎరుక!

**క్విడ్ ప్రో కో పాలసీ:**

జగన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు, సీయం చంద్రబాబు చేసిన కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావ్ పై ఎత్తివేసిన కేసు గురించి తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. నిర్భయ కింద పెట్టిన కేసును ఎలా ఉపసంహరించాలని చూస్తారు అనీ విరుచుకు పడారు. చంద్రబాబు ప్రభుత్వం కేసులు ఉపసంహరించుకున్న నేతల్లో బాలకృష్ణ, కోడెల శివ ప్రసాద్, అచ్చెన్నాయుడు, చంద్రబాబు కూడా ఉన్నారు! అధికారంలోకి రాగానే, తన సహచరులు 8 మందిపై కేసులు ఎత్తేయాలని జగన్ నిర్ణయించారు! పనిలో పనిగా, తన మీదున్న 11 కేసుల్ని ఎత్తి వేయించేసుకొన్నారు! గౌరవ హైకోర్టు జోక్యంతో 6 కేసులు, ప్రస్తుతం రివ్యూలో ఉన్నాయి!

గౌరవ కోర్టు జడ్జీల మీద, జగన్ గారి అనుంగు అనుచరులు రెచ్చిపోవడం వెనుక ఒక కారణం ఇది.

**కేసుల ఎత్తివేత ప్రతిపాదనల్లో ఉన్న నాయకులు:**

మిథున్ రెడ్డి, జక్కంపూడి రాజా, గంగుల బ్రిజేంద్ర నాథ్ రెడ్డి, వై ఎస్ అవినాష్ రెడ్డి, పేర్ని నాని, జోగి రమేష్, కాకాణి గోవర్ధన్ రెడ్డి. పేర్ని నానీ గారు ఊరికే అనలేదు, "నేను జగన్ పాలేరు"ననీ! --------- **ఇంకా ఉంది...**

- టీం నారీస్వరం

## చలివేంద్రం ఏర్పాటు




**రాజమండ్రి, (జనస్వరం) :** ఎండాకాలంలో ఎండలు తాకిడి ఎక్కువగా ఉన్న వేళ ప్రజలకు ఉపశమనం కలిగించడానికి ఎప్పుడూ ముందుండే జనసేన పార్టీ ఏవీ రోడ్డు, ఎన్‌హెచ్ 5 సిగ్నల్ పాయింట్ వద్ద చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్య నారాయణ, రాజమండ్రి కార్పొరేషన్ అధ్యక్షులు వై శ్రీనివాస్ హాజరయ్యారు. అలాగే ఇటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన 9వ వార్డు జనసేన నాయకులు చౌక్ కొండా మురళి, 9వ వార్డు జనసేన నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**సోంపేట, (జనస్వరం) :** నిత్యం తన వద్దకు ఆకలితో వచ్చే ఎంతో మందికి కడుపు నిండా భోజనం పెట్టి, వారి ఆకలి తీర్చి ఆంధ్రుల అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందిన డొక్కా సీతమ్మని స్మరించుకుంటూ జింకిభద్ర గడ్డ (సోంపేట మండలం) దగ్గర బస్ స్టాండు ఆవరణలో జనసైనికులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రతిరోజూ మన ఊరిలో పారిశుధ్య వృత్తిలో ఉంటూ గ్రామ పారిశుధ్యంలో కీలకంగా వ్యవహరిస్తున్న మన గ్రామంలోని పారిశుధ్య కార్మికులను గౌరవిస్తూ ఇచ్చాపురం జనసేన పార్టీ ఇంచార్జి దాసరి రాజు వాళ్ళకు శాలువాలు కప్పి సత్కారం చేసి చలివేంద్రం ప్రారంభించారు.




**విశాఖపట్నం, (జనస్వరం) :** జీకే ఫౌండేషన్ ద్వారా ప్రతి వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయగా 2 సంవత్సరాలుగా కోవిడ్ ప్రభావంతో సేవలు అందించలేక చింతీస్తూ, ఈ ఏడాది జీకే ఫౌండేషన్ చైర్మన్ అండ్ విశాఖ దక్షిణ నియోజకవర్గ నాయకులు గోపీకృష్ణ జీకే ఆధ్వర్యంలో చలివేంద్రమును జనసేన క్రియాశీలక సోషల్ మీడియా వింగ్ జనసైనికుడు సర్దార్ ఇంద్రజిత్ చేతులు మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 33వ వార్డు కార్పొరేటర్ అండ్ జనసేన జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంత లక్ష్మి, జనసైనికులు, ఫౌండేషన్ సభ్యులు ఆకుల రాజు, గోపికల్యాణం, లంక సతీష్, దుర్గాప్రసాద్, ప్రకాశ్, లక్ష్మణరావు, సంతోష్, నంద కిషోర్, హేమంత్, సత్తిబాబు, లక్ష్మణ్, రామ్, తారకేశ్, తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ




**గుంటూరు, (జనస్వరం) :** పాత గుంటూరులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం నాయకులు యడ్ల నాగమల్లి, జడ సురేష్, శేఖర్, పమిడి పవన్, సింగ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రిగా అమర్నాథ్ అనర్హుడు

**- గవర్నర్ మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలి**

**- కోవెలకుంట్ల జనసేన నాయకులు డిమాండ్**



**కోవెలకుంట్ల, (జనస్వరం) :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ మంత్రిగా అనర్హుడని జనసేన నాయకులు గురప్ప, బోధనం ఓబులేసు, చిన్న కిట్టు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ గవర్నర్ వెంటనే మంత్రి గుడివాడ అమర్నాథ్ ను మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ చేస్తున్న కౌలు రైతుల భరోసా యాత్రను తీవ్రంగా విమర్శించడమే కాకుండా పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత దూషణలకు దిగడం అధికార అహంకారానికి నిదర్శనమన్నారు. రాష్ట్రమంత్రిగా భాధ్యతయుతమైన వివరణ ఇవ్వకుండా పవన్ కళ్యాణ్ వైవాహిక జీవితంపైన పదే పదే నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడని, దత్తపుత్రుడని వ్యక్తిగత విమర్శలు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పవన్ కళ్యాణ్ నాలుగో పెళ్ళాం ఎవరు ? అమర్నాథ్ నాల్గో పెళ్ళామని మేము కూడా విమర్శలు చేస్తామని తెలిపారు. కానీ మీలాగా కుసంస్కారం కలిగిన వ్యక్తులకు కాదు కాబట్టి ప్రజాస్వామ్యబద్ధంగా విమర్శిస్తున్నమని పేర్కొన్నారు. చంద్రబాబు దత్త పుత్రుడు ఎవరో చంచల్ గూడ జైల్ షటిల్ టీం ఎవరో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసాన్నారు. ఒక బాధ్యతయుతమైన మంత్రిగా ఉండి పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేయడంతో ఆయన మంత్రి పదవికి అనర్హుడని గవర్నర్ వెంటనే అతన్ని మంత్రి వర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు పవణ్ కల్యాణ్ పైన ఇలాంటి వ్యక్తిగత విమర్శలు చేస్తే జనసేన పార్టీ చూస్తూ ఊరుకోదని తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా జనసైనికుని జన్మదిన వేడుకలు

**చెల్లూరు, (జనస్వరం) :** చెల్లూరు గ్రామంలో దివంగత జనసైనికుడు బండి రాంబాబు జన్మదిన వేడుకలు జనసైనికులు, జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టిన రోజు కేకును కట్ చేసి గ్రామంలో ఉన్న వృద్ద, ఒంటరి మహిళలకు వస్త్ర దానం చేశారు. జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి దాలిపర్తి శ్రీనివాసు మాట్లాడుతూ చెల్లూరు గ్రామంలో జనసేన పార్టీ ఆవిర్భావం నుండి నిబద్ధతతో నిస్వార్థంగా పనిచేసి పార్టీ పటిష్టకు అహర్నిశలు కృషి చేసిన కీర్తిశేషులు బండి రాంబాబు సేవలు మరువలేమని, గ్రామంలో ఏ పార్టీ కార్యక్రమం చేసిన అది రాము స్ఫూర్తితో చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దాలిపర్తి శ్రీనివాసు, ఎంపీటీసీ – 1 గొల్లపల్లి అనురాధ, పంచాయితీ 1వ వార్డ్ సభ్యులు గళ్ళా సావిత్రి, గరగ ధనలక్ష్మి, వల్లూరి సత్య ప్రసాద్,గొల్లపల్లి వెంకట రమణ, తలాటం వెంకటేష్, కొండేపూడి ఆనంద్, సుంకర సంతోష్, కొండేపూడి అవినాష్, బండి వీరబాబు, నరేష్, మణికంఠ, రాజేష్, వర ప్రసాద్, కోడూరి సురేష్, మోటూరి పండు, దేవు రాజా, ఏడా కుల దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జనసైనికుని జన్మదిన వేడుకలు

**- ముఖ్య అతిథిగా వేగుళ్ళ రాజా బాబు**



**రాయవరం, (జనస్వరం) :** రాయవరం మండలం చెల్లూరు గ్రామ జనసైనికుడు కీ.శే. బండి రాంబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వేగుళ్ళ లీలాకృష్ణ తనయుడు యూత్ ఐకాన్ వేగుళ్ళ వీరాజ్ (రాజా బాబు) విచ్చేసి చెల్లూరు గ్రామ జనసైనికుల అధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం ఎంపీటీసీ – 1 గొల్లపల్లి అనురాధ వెంకట రమణ పంచాయితీ పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దాలిపర్తి శ్రీనివాసు, పంచాయితీ 1వ వార్డ్ సభ్యులు గళ్ళా సావిత్రి, గరగ ధనలక్ష్మి, వల్లూరి సత్య ప్రసాద్, తలాటం వెంకటేష్, కొండేపూడి ఆనంద్, సుంకర సంతోష్, కొండేపూడి అవినాష్, బండి వీరబాబు, నరేష్, మణికంఠ, పిల్లా రాజేష్, వర ప్రసాద్ పాల్గొన్నారు.

# రాష్ట్రానికి పట్టిన సకల అష్ట దరిద్రపుత్రుడు జగన్ రెడ్డే

**గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళహరి**



**గుంటూరు, (జనస్వరం) :** సమస్యలు పరిష్కరించటం చేతకాక దిగజారుడు విమర్శలు చేస్తున్న వైసీపీ నేతలు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరినీ నమ్మించి మోసం చేసిన నమ్మకద్రోహ పుత్రులు వైసీపీ నేతలే, పవన్ కళ్యాణ్ ని విమర్శించటానికే కాపులకు మంత్రి పదవులు. గడప గడపకు వైసీపీ కార్యక్రమంలో చీపుర్లతో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళహరి అన్నారు. రాష్ట్రంలో ఎప్పుడైతే వైసీపీ అధికారం చేపట్టిందో, ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి ఏ క్షణాన ప్రమాణస్వీకారం చేసాడో అప్పటినుంచి రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రశాంతంగా లేరని, రాష్ట్రానికి పట్టిన అష్ట దరిద్ర పుత్రుడు జగన్ రెడ్డేనని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళహరి విమర్శించారు. పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు మానాలని, వైసీపీ నేతలకు మంచిబుద్ధి ప్రసాదించమని శ్రీనివాసరావుతోటలో ఉన్న స్వతంత్ర సమర యోధుడు కన్నెగంటి హనుమంతు విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. ఆళ్ళ హరి మాట్లాడుతూ ప్రజా సమస్యల్ని పరిష్కరించమని అడిగితే వైసీపీ నేతలకు ఎక్కడలేని కోపం వస్తుందని, తమ అసమర్ధతను, చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఆర్థిక నేరాలతో జైల్లు ఉన్న జైలుపుత్రుడు, మనీ లాండరింగ్ కేసులతో సీబీఐ చుట్టూ తిరుగుతున్న సీబీఐ దత్తపుత్రుడు, తల్లిని, చెల్లిని మోసం చేసిన చెత్తపుత్రుడు, సీపీఎస్ రద్దు చేస్తానని ఉద్యోగుల్ని నమ్మించి మోసం చేసిన నయవంచక పుత్రుడు, సొంత బాబాయ్‌ని చంపిన వారికి అండగా నిలుస్తూ సోదరి సునీతను ఇబ్బందులు పెడుతున్న శాడిస్ట్ పుత్రుడు, మాయమాటలతో అలవి కానీ హామీలతో ప్రజల్ని మోసం చేసిన మాయల మరాఠీ పుత్రుడు జగన్ రెడ్డేనని ధ్వజమెత్తారు. మరోవైపు తమ శాఖలపై ఏమాత్రం పట్టు సాధించలేని స్థితిలో మంత్రులున్నారన్నారని విమర్శించారు. సంచలనం సృష్టించిన విజయవాడ ప్రభుత్వాసుపత్రి గ్యాంగ్ రేవ్ సంఘటనలో రాష్ట్ర హోంమంత్రి డొల్లతనం బయటపడిందని, మరోవైపు గోదావరిపై పులిచింతల ప్రాజెక్ట్ కడుతున్నామంటూ నోటిపారుదల 2.0 శాఖామంత్రి అంబటి వ్యాఖ్యానించటం మంత్రులు తమ శాఖలపై నర్సరీ స్థాయిలోనే ఉండటాన్ని సూచిస్తున్నారు. క్యాబినెట్‌లో కాపులకు మంత్రి పదవులు ఇచ్చింది కేవలం పవన్ కళ్యాణ్‌ని తిట్టేందుకు మాత్రమే అన్నట్లుగా పవన్ కళ్యాణ్‌పై కాపు మంత్రులు విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ నలుగురు పెళ్లాల ముద్దుల మొగుడు అంటూ పవన్ కళ్యాణ్‌ని విమర్శించడం హేయమని అతని స్థాయికి తగదన్నారు. చట్ట ప్రకారం ఇద్దరికి విడాకులు ఇచ్చి వారికి రావాల్సిన భరణం చెల్లించాక మాత్రమే మరో పెళ్లి చేసుకున్నారని, మరి నాలుగో భార్య ఎక్కడినుంచి వచ్చిందో అమర్నాథ్ చెప్పాలని, ఒకవేళ అమర్నాథ్ చెల్లినో, అక్కనో, కుటుంబ సభ్యుల్లో ఎవరినన్నా చేసుకుంటే ఆ వివరాలు బయట పెట్టాలని కోరారు. పవన్ కళ్యాణ్ 151 వైసీపీ అసమర్ధ శాననసభ్యులకు మొగుడేనన్న విషయం అందరికి తెలిసిందేనన్నారు. వచ్చేనెలలో గడప గడపకు వైసీపీ అంటూ ప్రభుత్వం ప్రారంభించే కార్యక్రమం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, చీపురు, పప్పుగుత్తులు సిద్ధం చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలిచ్చిన అధికారాన్ని సార్ధకం చేసుకోవాలని హితవు పలికారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, జనసేనకు రోజురోజుకీ ప్రజల నుంచి పెద్దఎత్తున మద్దతు లభిస్తుందని ఆళ్ళ హరి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు కొర్రపాటి నాగేశ్వరరావు, చెన్నా పోతురాజు, పక్రుద్దీన్, బండారు రవీంద్ర, శేషు, దాసరి రాము, స్వామి, బాషా, రమేష్, సుబ్బారావు, కోటేశ్వరరావు, దుర్గ, తేజ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ మంత్రి కాకాని.. వ్యవసాయం చేసేవారి ఇబ్బందులు మీకు తెలుసా..?




నెల్లూరు (జనస్వరం) : జిల్లా అధ్యక్షులు మను క్రాంత్ చెన్నారెడ్డి నాయకత్వంలో జిల్లా నాయకులు కిషోర్ గునుకుల, దుగ్గిశెట్టి సుజయ్ బాబు తదితర నాయకులు జిల్లా కార్యలయం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలు ఒత్తిడులు తట్టుకోలేక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మిత్రపక్షాలతో కలిసి రాష్ట్ర అధికారం సాధిస్తామని భయంతో కొత్తగా వచ్చిన మంత్రులు నోరు పారేసుకుంటున్నారు.. పుట్టికి 850 కేజీలు అని, ఆ పుట్టుక 16600 మద్దతు ధర కల్పించాలని జ్ఞానం ఉన్నదా అని అన్నారు. మూడు సంవత్సరాల నుంచి పుట్టు అంటే 1050 కేజీలగా లెక్కగట్టి రూ16,600 ఇస్తున్నారన్నారు. 850 కేజీల పుట్టుకి 16600 గిట్టుబాటు ధర కల్పించడంలో మీరు విఫలమవుతున్నారని తెలియదా ? గుండెల మీద చేయి వేసుకుని చెప్పండన్నారు. భూగర్భ జలాలు మీ కార్యకర్తలు కనుసన్నుల్లో గురవుతున్నాయని తెలుసా ? భూగర్భ జలాల అందక పక్కవారికి పొలాల్లో పైరు వేయలేని పరిస్థితి ఉందన్నారు. థర్మల్ ప్లాంట్ కాలుష్యానికి చుట్టుపక్కల రైతులు మాడి మసై పోతున్నారన్నారు. మీ నియోజకవర్గం కాలుష్య కోరల్లో ఇరుక్కుని జిల్లావ్యాప్తంగా జబ్బులు బారిన పడుతున్నారన్నారు. అడ్డగోలుగా పోర్టులో అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తూ దొరికిన చోటల్లా మైనింగ్ దోపిడికి గురి చేస్తూ తెలివిలేని మాటలు మాట్లాడకండన్నారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయమై కోట్ల రూపాయల సంపాదనలో మునిగి సహజ సిద్ధంగా ఏర్పడిన పోర్టు అభివృద్ధి తుంగలోకి తొక్కిందన్నారు. 10 సంవత్సరాల కిందట కృత్రిమంగా పెద్ద బెర్త్ కలిగి ఉన్నా ఇప్పటికీ అంతర్జాతీయ ప్రమాణాలలో సౌకర్యాలు ఏర్పాటు చేయడం విఫలం అయ్యారన్నారు. ఎవరికీ ఏ ఆపద వచ్చినా వెంటనే పదవులలో ఉండి మీరు చేయాల్సిన పని మా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేస్తున్నారన్నారు. వ్యవసాయదారులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైన మీరు ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు తన సంపాదనలో నుంచి డబ్బులు డబ్బులు తీసి ఇస్తున్నాడని ఓర్వలేక ఎక్కడ ప్రభుత్వ వైఫల్యం బయటపడుతుందని నీకు ఇష్టం వచ్చిన మాటలు మాట్లాడుతున్నారు. మీకు ఉన్న భూములు మీరు సొంతంగా ఎన్ని ఎకరాలు సాగు చేస్తున్నారు, కౌలుదారులకిచ్చిన మీరు వారి ఇబ్బందులు పట్టించుకున్నారా అని అన్నారు. జిల్లాలోని ఒక నియోజకవర్గంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలపై మీరు కక్షసాధింపు చేస్తే కక్షసాధింపు చర్యలకు అందరికీ తెలిసినదే. రానున్న రోజుల్లో వైసీపీ ప్రభుత్వానికి ఓటు వేసే పరిస్థితి లేదు మంత్రి పదవి ఇచ్చిన ప్రతి ఒక్కరూ వేషాలు వేస్తున్నారు.. ఇలాంటి వారికి అందరికీ సమాధానం చెప్పాల్సిన పరిస్థితి లేదన్నారు. దళారుల చేతుల్లో ధగా పడుతున్న రైతులను కాపాడే ప్రయత్నం చేయండి అంతేగాని టైం పాస్ మాటలు టైం పాస్ వ్యవహారాలు నడిపించకండన్నారు. అధికారంలోకి వస్తే అది చేస్తాం ఇది చేస్తామని ప్రగల్భాలు పలకడం కాదు, గడిచిన మూడు సంవత్సరాల్లో మూడు వేల మంది రైతులు ఒక్కొక్కరికీ లక్ష రూపాయలు అంటే 30 కోట్ల రూపాయలు జనసేన పార్టీ తరఫున తనవంతు సాయంగా జనసేన అధ్యక్షులు ఆదుకుంటున్నారన్నారు. చేతనైతే ఈ మూడు వేల మందికి ప్రభుత్వం ప్రకటించిన ఏడు లక్షల రూపాయలు ఇచ్చి మాట్లాడండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కిషోర్ గునుకుల, దుగ్గిశెట్టి సుజయ్ బాబు, కొట్టే వెంకటేశ్వర్లు, కోలా విజయలక్ష్మి , శ్రీనివాసుల రెడ్డి, మల్లి కిరణ్, అనిల్, నాయకులు హరి, రమేష్, వర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలను పరామర్శ

అనంతపురం, (జనస్వరం) : అనంతపురం జిల్లా కంబదూరు మండలం అధ్యక్షులు చంద్రమౌళి ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యకర్తల కుటుంబాలను జిల్లా జనసేన జాయింట్ సెక్రటరీ బాల్యం రాజేష్ కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండల ఎగువ పల్లి గ్రామం జనసేన నాయకుడు గంగాధర రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. గంగాధర ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వారిని పరామర్శించారు. అలాగే జనసేన నాయకుడు కార్తీక్ వాళ్ళ నాన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇటీవల ఆత్మహత్య చేసుకుని మరణించిన జనసేన పార్టీ కార్యకర్త నరసింహ మూర్తి తల్లిని ఓదార్చి జనసేన పార్టీ తరఫున 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి, ధైర్యం చెప్పి ఎల్లప్పుడూ మీకు జనసేన పార్టీ అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వెంకటేష్, నరేష్, ప్రకాష్, నవీన్, సురేష్, వినోద్, అజయ్, యశ్వంత్ (మడకశిర), జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత అన్నదాన శిబిరం ఏర్పాటు



ఉరవకొండ, (జనస్వరం) : ఉరవకొండ స్థానిక గవి మఠంలో జనసేన పార్టీ స్టేట్ ఫోగ్రామింగ్ జనరల్ సెక్రెటరీ పీ..భవానీ రవికుమార్ సహకారంతో జనసైనికులు మల్లికార్జున అండ్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత అన్నదాన శిబిరం 6వ వారం దిగ్విజయంగా ఏర్పాటు చేశారు. అదే విధంగా అనంత జనసేనాని పీ.భవానీ రవికుమార్ పుట్టిన రోజు సందర్భంగా ఉరవకొండ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు మండల అధ్యక్షులు కేశవ, విడపనకల్ మండల అధ్యక్షులు గోపాల్, జిల్లా ఫోగ్రమ్మింగ్ కమిటీ సభ్యుడు అజేయ్, జనసైనికులు సూర్యనాయక్, హరీశంకర్ నాయక్, రవి, తేజ, తిలక్, కుమార్, మారుతీ, వలి, సూరి నారాయణ, మణి కుమార్, సునీల్, విజయ్, హరి, సోము తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులు యుగంధర్ పొన్న ఆధ్వర్యంలో జనసైనికులు ఆత్మీయసమావేశం



కార్వేటినగరం, (జనస్వరం) : కార్వేటినగరం మండలంలో కెఎం పురంలో జనసైనికుల కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ జనసేనకు రోజురోజుకీ ప్రజా ఆదరణ పెరుగుతోందని, పవన్ కళ్యాణ్ ఆదరించేవారు, అభిమానించే వారు, ముఖ్యమంత్రిగా చూడాలనుకునేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని, ఆయన చేసిన సేవా కార్యక్రమాలే పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చేస్తుందని, ప్రజలు ఈ సారి పట్టాభిషేకం చేయడం పక్కా అని ఉద్ఘాటించారు. అదేవిధంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో జనసేన గ్యారెంటీగా గెలుస్తుందని తెలిపారు. జనసైనికుల కోసం జనసేన కార్యక్రమంలో జనసైనికులు అందరూ ఏకతాటిపై నిలబడాలని, నిస్వార్థ పరులు అయిన, దేశోద్ధారకులు అయిన, నిజమైన స్వాతంత్ర యోధులకు వారసులైన పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేయకపోతే, ఈ రాష్ట్రం మరో రావణ కాష్టం అవుతుంది అని తెలియజేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలకు మేలు చేయగలిగిన వ్యక్తి, యువతకు సరైన దిశానిర్దేశం చేయగలిగిన వ్యక్తి, ఏక తాటిపై నడిపించకలిగిన వ్యక్తి, యువతను సొంత కాళ్ళ మీద నిలబెట్ట గలిగినటువంటి వ్యక్తి, సౌభ్రాతృత్వం కోసం, దేశ సమగ్రత కోసం, రాష్ట్రాన్ని ఉద్ధరించ గలిగిన వ్యక్తి పవన్ కళ్యాణ్ మాత్రమేనని ఉద్బోధించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చేసుకోవలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు. మూడు వేల మంది కౌలు రైతులు ఆత్మ హత్య చేసుకుంటే పవన్ కళ్యాణ్ వారికి అండగా నిలబడ్డారని, రాష్ట్రాన్ని సస్యశ్యామలం కావటానికి ఒక బృహత్తర ప్రణాళిక జనసేన పార్టీ కలిగి ఉందని, ఈ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ చేస్తున్న సేవలను కొనియాడారు. కార్వేటినగరం మండలాన్ని తిరు పతి జిల్లాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో మండల ఉపాధ్యక్షులు విజయ్, లోకేష్, సురేష్ రెడ్డి, హర్షిత్ రాజు, బుజ్జి, ప్రధాన కార్య దర్శులు వెంకటేష్, కార్యదర్శులు అన్నమలై, నగర అధ్యక్షులు రాజేష్, కార్యదర్శులు గోపి, నాయకులు శేఖర్, చంద్ర, యోగి, మహేంద్ర, యుగంధర్, బాలాజీ, జనసైనికులు పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం



చీపురుపల్లి, (జనస్వరం) : నియోజకవర్గంలోని గరివిడి మండలం కోనూరు గ్రామంలో జనసైనికుడు జీ.దుర్గా ప్రసాద్ కొద్దీ రోజుల క్రితం గుండె నొప్పితో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న చీపురుపల్లి నియోజకవర్గం జనసైనికులు, ఎన్నారైలతో కలసి వారిని పరామర్శించి 60000 వేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పెద్ది వెంకటేష్, బోడసింగి రామకృష్ణ, శిగా తవీటి నాయుడు, సంతోష్, యేసు, గణేష్, సూర్యనారాయణ, బైరెడ్డి మణికంఠ, అగురు వినోద్, రాగోలు రామకృష్ణ, గోపాల్ శనపతి, తూలిగా అప్పల నాయుడు, దేముడు, రాము నాయుడు, సోంబాబు, గోపీ, రమేష్, భాష, గొల్ల, శ్రీరామ్, మహా న్యూస్, తదితర జన సైనికులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు.

## జనసేన పార్టీ జండా ఆవిష్కరణ



దత్తిరాజేరు, (జనస్వరం) : మండలంలో జనసేన పార్టీ జండాను జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి ఆవిష్కరించారు. కార్యకర్తలను ఉద్దేశించి పాలవలస యశస్వి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉత్తరాంధ్ర వీర మహిళా కన్వీనం తుమ్మి లక్ష్మీ రాజ్, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి బాబు పాలూరు, జిల్లా నాయకులు గెద్దరవి, మర్రాపు సురేష్, లాలిశెట్టి రవితేజ, డాక్టర్ మురళీ మోహన్, ప్రసాద్ కిలారి, మిడతాన రవి, దంతులూరి రామచంద్రరాజు, గజపతినగరం నియోజకవర్గ జనసైనికులు, దత్తిరాజేరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చేనేత గ్రామాల్లో పర్యటించిన ఆముదాలవలస జనసేనపార్టీ నాయకులు



ఆ వ ు ు దా ల వ ల స , (జనస్వరం) : శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలస నియోజకవర్గం పొందూరు మండలంలో చేనేత కార్మికుల సమస్యలను నియోజకవర్గ ఇంఛార్జ పేడాడ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో, జనసేన పార్టీ చేనేత విభాగం వైస్ చైర్మన్ ప్రియాంక ముఖ్యఅతిథిగా, గడపగడపకు వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సమస్యలను జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిన్నం నాయుడు, రమణ, బాబూరావు, సంతోష్, శివ, వసంత, సురేష్, గణేష్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## యళ్ళాయపాలెంలో అక్రమ మట్టి మాఫియా బరితెగింపు



నెల్లూరు, (జనస్వరం) : యళ్ళాయపాలెం గ్రామం పరిధిలో అక్రమ మట్టి మాఫియా బరితెగింపు. మలిదేవి కాలువ గట్టుని పూర్తిగా ఆక్రమించి, అక్రమంగా తవ్వేసిన విషయం తెలుసుకుని నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బద్దిపూడి సుధీర్, జనసైనికులు కలిసి వెళ్ళి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి చర్యల్ని జనసేనపార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ విషయాన్ని మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇలాంటి చర్యలకు పాల్పడే వాళ్ళని శిక్షించాలని జనసేనపార్టీ ద్వారా డిమాండ్ చేశారు.

## భవన నిర్మాణ కార్మికులతో కరిమజ్జి మల్లీశ్వారావు



**ఎచ్చెర్ల, (జనస్వరం) :** జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం నాలుగు గ్రామాలు భవన నిర్మాణ కార్మికులతో జనసేన నాయకులు కరిమజ్జి మల్లీశ్వారావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేనకు ఈసారి అవకాశం ఇవ్వాలని, అలాగే జనసేనపార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ ఆదర్శాలను, ఆచరించే విధానాలను ప్రజలకు కరిమజ్జి మల్లీశ్వారావు వివరించారు. అలాగే టీడీపీ, వైసీపీ ప్రభుత్వ పాలన చూశారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి జనసేన పార్టీ పాలన కూడ ప్రజలు చూడాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాల వారికి మేలు చేయాలనే ఆలోచనతో ఉన్నట్టు వంటి పవన్ కళ్యాణ్ కి వచ్చే ఎన్నికల్లో జనసేనపార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ ని గెలిపించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో రణస్థలం మండలంలో నాలుగు గ్రామాల కార్మికులు, రాము, పోట్నూరు గౌరి నాయుడు, గణేష్, సత్యం, రాజు, బాలి నాయుడు, తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలను తగ్గించాలి

### ఉరవకొండ జనసేన నాయకుల నిరసన



**ఉరవకొండ (జనస్వరం) :** జనసేన అదినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని ఉరవకొండ జనసేన పార్టీ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పేద మధ్య తరగతి వారిని నడ్డి విరిచే విధంగా విద్యుత్ చార్జీలను ఇస్తాను సరంగా పెంచడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురౌతున్నారు. అధికారంలో వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తం 200 యూనిట్లు వరకు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చిన వైసిపి నాయకత్వం ఇవాళ 57 శాతం చార్జీలను పెంచింది. ఇపుడు విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచి ఇళ్ళల్లో ఫ్యాన్లు వేసుకోకుండా చేశారు. వైసిపి ప్రభుత్వం అనాలోచిత విధానాలే రాష్ట్ర సంక్షోభాలకు కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, వజ్రకరూరు అద్యక్షులు కేశవ, విడపనకల్ అధ్యక్షుల గోపాల్, కార్యనిర్వహణ కమిటి సభ్యులు అజయ్, ఉపాధ్యక్షులు రాజేష్, హరి శంకర్, దేవేంద్ర, తిలక్, సూర్యనారాయణ, రవి, సోము, తేజ, సర్యనాయక్, కుమార్, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## బాధితులను ప్రభుత్వమే ఆదుకోవాలి

**అనంతపురం, (జనస్వరం) :** జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు, అర్బన్ ఇంచార్జ్ టి.సి.వరుణ్ ఆదేశాల మేరకు స్థానిక అనంతపురం నగరంలోని రమణ, రమేష్ థియేటర్ సమీపంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన కట్టెల డిపో కుటుంబాలను జనసేన నాయకులు పరామర్శించారు. ఈ ప్రమాదంలో మేదర నారాయణ, మేదర గంపన్నల కట్టెల డిపోలకు పూర్తిగా మంటలు వ్యాపించి కాలిపోయింది. అలాగే దాని ప్రక్కనే ఉన్న సల్మాన్ ఖాన్ అరటికాయల మండిలో మంటలు వ్యాపించి ఆస్తినష్టం కలిగింది. ఈ ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని సందర్శించి, వారి కుటుంబాలను జనసేన నాయకులు పరామర్శించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని జనసేన పార్టీ తంపున డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి ఇండ్ల కిరణ్, నగర ఉపాధ్యక్షులు గ్రందే దివాకర్, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేశు, కమటం వెంకటనారాయణ, రోళ్ల భాస్కర్, చోటు, ధరాజ్ బాషా, నగర కార్యదర్శి అంజి, సంపత్, పవన్, అశోక్, సంతోష్, హరీష్, మల్లి, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు హేయం

**- సంస్కారం మరచి మాట్లాడుతున్న మంత్రి రాంబాబు**

**- జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి**

**అనంతపురం, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బలవన్మరణానికి పాల్పడిన కౌలు రైతుల కుటుంబాలను ఆదుకునేందుకు సొంత డబ్బులతో రైతు భరోసా యాత్ర చేస్తుంటే జీర్ణించుకోలేని వైసీపీ మంత్రులు అవాకులు చవాకులు పేలుతున్నారు. మంత్రి రాంబాబు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలో 30 మంది కౌలు రైతులకు, 23న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 45 మంది కౌలు రైతుల కుటుంబాలను కలిసి వారికి మనోధైర్యం నింపడంతో పాటు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం చేశారన్నారు. దేశ చరిత్రలోనే ఒక పార్టీ అధినేత సొంత డబ్బులతో రైతులను ఆదుకున్న దాఖలాలు లేవన్నారు. ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అభినందించక పోయిన పర్వాలేదు కానీ మతి లేకుండా సంస్కార హీనంగా తమ ఉనికికే ప్రమాదం అని అన వసర వ్యాఖ్యలు చేస్తే వైసీపీ నేత లకు పుట్టగతులు లేకుండా చేస్తా మని హెచ్చరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మన్ననలు పొందేందుకు మంత్రులు దిగజారుడు రాజకీయాలకు పాల్పడడం దురదృష్టకరమన్నారు. పవన్ కళ్యాణ్ కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక వైసీపీ నేత లు అనవసర ఆరోపణలు చేస్తున్నారని వీటిని జన సైనికులు తిప్పికొడతారని జనసేన ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి హెచ్చరించారు.



## ఘనంగా జనసేన ఆత్మీయ సభ

### టెక్కలి జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్



**టెక్కలి, (జనస్వరం) :** టెక్కలి జనసేన పార్టీ కార్యాలయంలో టెక్కలి నాలుగు మండలాల జనసైనికుల ఆత్మీయ సమావేశం ఇంచార్జ్ కణితి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాలుగు మండలాల జనసైనికులు, వీర మహిళలు, జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కణితి కిరణ్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో జనసేన పార్టీ బలోపేతం చేయడానికి త్వరలో గ్రామ, మండల స్థాయి కమిటీలు వేస్తామని, అలాగే బూత్ స్థాయిలో బలోపేతానికి బూత్ ఏజెంట్లను నియమించి పార్టీ ప్రతి కార్యక్రమాన్ని గ్రామల్లో బలంగా జనాల్లోకి తీసుకు వెళ్లాలని తెలిపారు. పార్టీ బలోపేతంలో భాగంగా వీర మహిళలను సాదరంగా ఆహ్వానించాలని మహిళలను పెద్ద ఎత్తున పార్టీ కార్యక్రమంలో భాగస్వామ్యులుగా చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో ఉన్న జనసైనికులు ప్రస్తుతం 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి, అలాగే ఓటు హక్కు పొందేలా చేయాలని తెలిపారు. ప్రస్తుత వైసీపీ నాయకత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి గ్రామస్తునకు తెలియజేసి జనసేన అధికారంలోకి వస్తే షణ్ముఖ వ్యూహం అనుసరించి ఈ రాష్ట్ర యువతకు ఏవిదంగా ఉపాధి కల్పిస్తుందో వివరించాలని, రాష్ట్రన్ని అప్పుల ఊబి నుండి ఎలా గట్టేంకించాలో మన అధినాయకుడి వద్ద ప్రణాళిక ఉందని తెలిపారు. త్వరలోనే వైసీపీ వ్యతిరేక విధానాలను జనశ్రేణులు వీధి పోరాటాలతో జనాలకు వివరిస్తామని తెలిపారు.

## పవన్ కళ్యాణ్‌ని వ్యక్తిగతంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

### అనంత జిల్లా నాయకులు



అనంతపురం (జనస్వరం) : ఆంధ్రప్రదేశ్‌లో మాఫియా ప్రభుత్వం నడుస్తోందని, మంత్రులు పవన్ కళ్యాణ్‌ని విమర్శిండంలో నిమగ్నమయ్యారని అంటూ జిల్లా కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్ మాట్లాడుతూ మంత్రులు వారి శాఖల గురించి సబ్జెక్ట్ లేని వారిని మంత్రులుగా నియమించారన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మీరు పవన్ కళ్యాణ్‌ని విమర్శిస్తారా? వచ్చే ఎన్నికల్లో 150 సీట్లు ఉన్న మీ పార్టీ 15 సీట్లకు పరిమితం చేస్తాం. మా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి వ్యక్తిగతంగా విమర్శించడం పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ మీ పాలసీలు, విధానాలు పరంగా విమర్శిస్తే మీరు ఆయన వ్యక్తిగత జీవితం గురించి వారి కుటుంబ సభ్యులు ఆడవాళ్ళ గురించి మాట్లాడితే మరొక సారి మిమ్మల్ని రోడ్లపైన తిరిగినిచ్చే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే మీకు గట్టిగా గుణపాఠం చెబుతారు. 3 వేల మంది కౌలు రైతుల కోసం 30 కోట్లు సొంత డబ్బుతో ఒక్కొక్క చనిపోయిన రైతు కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ రైతు భరోసా యాత్ర ద్వారా ఏక్కడ ప్రజల్లో మరి ంత జనసేన పార్టీ బలోపేతం అవు తుందో అని భయపడి వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారు. వైసీపీ వాళ్ళు ఎన్ని వ్యక్తిగత విమర్శలు చేసిన పవన్ కళ్యాణ్ వెనక్కి తగ్గరు. మీ కన్నా బలంగా మాట్లాడగలం అవినీతితో పార్టీని నడుపుతున్న మీరు నీతి నిజాయితీ ప్రజా సేవే పరమావధిగా ఆశయాలు సిద్ధాంతాలతో జనసేన పార్టీని నడుపుతున్న మాకు ఎంత ధైర్యం ఉండాలి ఆలోచించుకోండి.. ఖబర్ధార్ వైసీపీ నాయకుల్లారా అని ఆవేశంగా మాట్లాడారు. జనసేన నాయకులు జాకీర్, వంశీ పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరం

**అత్తిలి, (జనస్వరం) :** అత్తిలి జనసేన ఆధ్వర్యంలో విజయవాడ ప్రముఖ వైద్యులు డా.వై.వి.రావు హాస్పిటల్ వారిచే ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. డా. బోయపాటి శ్రీనివాసరావు పరీక్షలు నిర్వహించి హృద్రోగులకు తగు సూచనలు చేశారు. కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రజాసేవే లక్ష్యంగా జనసైనికులు నిస్వార్థంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, ప్రజలు అభినందనలు వ్యక్తం చేశారు. జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి కూసంపూడి శ్రీనివాస్ శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి అన్నెం విశ్వప్రభు, మహిళా కోఆర్డినేటర్ కాట్నం విశాలి, నియోజకవర్గ నాయకులు పుప్పాల కుమారి, అనుకుల రమేష్, బడేటి కృష్ణ, బడేటి త్రినాధ్, తానంకి అయ్యప్ప, రామ్ ప్రసాద్, గణేష్, శ్రీరామ్, మాధవరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలపై నిరసన వ్యక్తం

**నెల్లూరు (జనస్వరం) :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపేలా వ్యవహరిస్తున్న తీరును ఎండగడుతూ జనసేనాని పిలుపు సూళ్లూరుపేట మండల ఉపాధ్యక్షుడు వల్లూరు కిరణ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. వల్లూరు కిరణ్ కిరణ్ మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగాయని, పెంచిన విద్యుత్ చార్జీలు నడ్డి విరిచే లోపు ఎడతెరిపి లేని విద్యుత్ కోతలతో ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. మండల ప్రధాన కార్యదర్శ తీపలపూడి రమణ, జనసైనికులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో జనసేన నాయకుడు రాజశేఖర్ పర్యటన

**పత్తికొండ (జనస్వరం) :** జనసేన పార్టీ నియోజకవర్గ నాయకుడు సీ.రాజశేఖర్ ప్రజా పోరాట యాత్ర కొనసాగించారు. అందులో భాగంగా గూడెంపాడు, కమలపాడు, పెనమాడ, ఎరుకల చెరువు, ఆగవేలి, పోతుగల్, జి మల్లాపురం గ్రామాలలో పర్యటించారు. రాజశేఖర్ మాట్లాడుతూ పెనుమాడా గ్రామంలో నాడు నేడు కింద ఎన్నో గ్రామాలు స్కూళ్ళు అభివృద్ధి చెందనప్పటికీ పెనమాడ గ్రామంలో మాత్రం స్కూల్ దారుణంగా ఉందన్నారు. స్కూల్లోపాఠాలు భోదించాల్సిన ఉపాధ్యాయులు పిల్లలని ఎండలో కూర్చోపెట్టి పాఠాలు చెబుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. స్కూలు మొత్తం పరిశీలించగా పై పెచ్చులు ఊడి, ఎప్పుడు కూలుతుందో అనే పరిస్థితిలో ఉందన్నారు. అదే విధంగా అదే గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజ్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అంగన్ వాడి కేంద్రం కూడా లేదు. ఎరుకల చెరువులో బస్సు సౌకర్యం, నీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పోతుగల్‌లో సీసీ రోడ్లు లేక డ్రైనేజ్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గుండ్ల మల్కాపురంలో ప్రస్తుత జెడ్పీటీసీ గ్రామంలో సీసీ రోడ్లు లేక కొత్త ఇల్లు ఇక్కడ ఎవరికి చేపట్టలేదని మా దృష్టికి వచ్చిందన్నారు. ఒక ఇల్లు కూడా మంజూరు చేయని పరిస్థితి ఇక్కడ చూస్తున్నామన్నారు. ఆగవెళ్ళి గ్రామంలో సీసీ రోడ్లు డ్రైనజీ లేకపోవటం వలన ఊరి నడిబొడ్డున మురికి నీరు నిలిచిన దృశ్యాలు చూసి మేము ఆశ్చర్యపోయామన్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. జనసేన నాయకులు మహేంద్ర, దుర్గ, ఎర్రి స్వామి, అభిరామ్, నాయుడు, లింగడు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం



ఎచ్చర్ల జనసేన నాయకులు

**శ్రీకాకుళం (జనస్వరం) :** రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని జనసేన రాష్ట్ర కార్యదర్శి తమ్మిరెడ్డి శివ శంకర్ పిలుపునిచ్చారు. జి. సిగడాంలో ఎచ్చర్ల జనసేన వీరమహిళ కాంతి శ్రీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే జగన్ రెడ్డిని గద్దె దించాలని కోరారు. రాష్ట్రానికి అరిష్టం పట్టిందని, ఆ దరిద్రాన్ని వదిలించుకోవడానికి ముందుకు రావాలన్నారు. నిత్యావసర సరు కులు పెంచి సామాన్యుని నడ్డి విరుస్తున్న ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రాన్ని ఊబి లోకి ముంచిన ఘనత జగన్ రెడ్డిదే అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జనసైనికులకు పిలు పునిచ్చారు. తొలుత భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర సరుకులు అంటాయన్నారు. రాబోయే రోజుల్లో వైసీపీకి బుద్ధి చెప్పే రోజులు వస్తాయన్నారు. ఎచ్చర్ల నియోజకవర్గ జనసేన వీరమహిళ మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎచ్చర్ల నియోజకవర్గ ఇంచార్జ్ నడికుదితి ఈశ్వరరావు, ఆముదాల వలస జనసేన ఇంచార్జ్ రామ్మోహన్ రావు, బూపతి అర్జున్ కుమార్, తాలబత్తుల పైడి రాజు, మీసాల రవికుమార్, మీసాల రామకృష్ణ, సందీప్ కుమార్ పాల్గొన్నారు.

## వడ్రంగి దుకాణదారుడికి అండగా జనసేన



**ఆముదాలవలస, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలస నియోజకవర్గం, కురంపేట గ్రామంలో ఇటీవలే వడ్రంగి దుకాణం పూర్తిగా దగ్ధమైంది. ఈ దుకాణంలో దాదాపుగా 3లక్షలు వరకు ఆస్తినష్టం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న జనసేన నాయకులు కొత్తకోట. నాగేంద్ర, ఎంపీటీసీ సిక్కోలు. విక్రమ్, ఎంపీటీసీ అభ్యర్థి శివ, సంగం నాయుడు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులు అందించారు. భవిష్యత్తులో జనసేన పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నాయుడు, శ్రీను, రమేష్, ప్రదీప్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల అక్రమ సంపాదనను అరికట్టాలి

**పెందుర్తి (జనస్వరం) :** నరవ వార్డు సచివాలయంలో వెల్ఫేర్, రెవెన్యూ, కొంత మంది వాలంటరీస్ ప్రజలను అక్రమంగా డబ్బులు అడుగుతున్నారని జనసేన నాయకులు వబ్బిన శ్రీకాంత్ అన్నారు. వెల్ఫేర్ స్కీమ్స్ కు అర్హులైన ప్రజలు వద్ద సరైన డాక్యుమెంట్స్ లేనప్పుడు డాక్యుమెంట్స్ సరిదిద్దడం కోసం, వారికి వెల్ఫేర్ స్కీమ్స్ అందించడం కోసం ప్రజల వద్ద నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. వార్డ్ అడ్మిన్ చొరవ తీసుకుని దోపిడీని అరికట్టమని అధికారులను కోరారు. అడ్మిన్ బదులిస్తూ నా దృష్టికి కూడా రావడం జరిగిందని, తప్పకుండా ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని వాలంటరీ సచివాలయం ఎంప్లాయిస్ మీటింగ్ పెట్టి మన పని మనం సక్రమంగా చేద్దామని, మరొకసారి ఇటువంటి తప్పుడు పనులు జరక్కుండా చర్యలు తీసుకుంటానని బదులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొడ్డు నాయుడు, గవర శ్రీనివాసరావు, గవర రాజు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ కాలి గోటికి సరిపోవు అమరనాథ్

జనసేన నాయకులు ఆదాడ మోహనరావు



**విజయనగరం (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై అనుచిత వాఖ్యలు చేసిన రాష్ట్ర మంత్రి గుడివాడ అమరనాథ్‌పై జనసేన పార్టీ సీనియర్ నాయకులు అదాడ మోహనరావు తీవ్రంగా ఖండిస్తూ మండిపడ్డారు. మంగళవారం ఉదయం మోహనరావు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన రాష్ట్ర మంత్రి వర్గమంతా తిట్లు తిట్టడంలో అరితేరినవారికే జగన్ అవకాశం ఇచ్చినట్లు ఉందని,సభ్యత, సంస్కారం లేకుండా విచక్షణ కోల్పోయి నోటికి ఏది బడితే అది పిచ్చికుక్కల్లా జనసేన పార్టీ పైన, అధినేత పవన్ కళ్యాణ్ పైన మదమెక్కి వాగుతున్నారని, మంత్రులు అంతా వాగుడు తగ్గించుకోకపోతే ఎలా బుద్ది చెప్పాలో తెలుసునని, ప్రజలంతా గమనిస్తున్నారని, అధికారం శాశ్వతం కాదు అని వైసీపీ మంత్రులు గమనించుకోవాలని వారిపై మండిపడ్డారు. రాష్ట్రంలో సమస్యలపై పవన్ కళ్యాణ్ పోరాడుతుంటే, ఓర్వలేక సన్నాసి మంత్రులలంతా వ్యక్తిగత దాడులు చేస్తున్నారని, ఈ దిగజారుడు రాజకీయానికి జనసేన తొందరలోనే సరియైన గుణపాఠం చెబుతుందని, భూఖబ్జాలు చేసి,అమ్మాయిలతో రికార్డింగ్ డాన్సలు వేసిన మంత్రి గుడివాడ అమరనాథ్ పవన్ కళ్యాణ్ కాలిగోటికి కూడా సరిపోవు అని దుయ్యబట్టారు. ఈ మీడియా సమావేశంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు), వంక నరసింగరావు, సారికి మురళి మోహన్, లోపింటి కళ్యాణ్, చెల్లూరి ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే ఆలోచన ఉందో లేదో సీబీఐ దత్తపుత్రుడు చెప్పాలి

దారం అనిత

**మదనపల్లి (జనస్వరం) :** చిత్తూరు జనసేన ప్రధాన కార్యదర్శి దారం అనిత ప్రెస్ మీట్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నాలుగు వేల మంది పోలీసులతో విజయవాడ తాడేపల్లి ప్రాంతాన్ని అష్టదిగ్బంధం చేసి యూటీఎఫ్ ఉద్యోగులను ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి కార్యాలయ ముట్టడి అడ్డుకునేందుకు చేపట్టిన కార్యక్రమానికి భగ్నం చేస్తూ, పోలీసులు విజయవాడ తాడేపల్లికి వచ్చే అన్ని మార్గాల్లో చెక్ పోస్టులు పెట్టి ప్రతి వాహనాన్ని ఆపేశారు. ప్రభుత్వం ప్రకటించిన పిఆర్సి వ్యతిరేకిస్తూ చలో విజయవాడకు ఎన్ని ఆంక్షలు విధించినా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉప్పెనలా తరలి వచ్చారు. కొంత మంది ఉపాధ్యాయులు విజయవాడ పాత ఆసుపత్రి ప్రభుత్వాసుపత్రికి రోగుల మాదిరిగా వచ్చే వారిని అదుపులోకి తీసుకున్నారన్నారు. జాతీయ రహదారి నుండి సర్వీస్ రోడ్డు కి వెళ్లే చోట ముళ్ళ కంచె వేయడంతో వాటిని దాటడానికి ప్రజలు చాలా అవస్థలు పడ్డారన్నారు. ట్రాఫిక్ జామ్ అయి ఉండటంతో వాహనాలలోని ప్రజలు మండు టెండకు నానా అవస్థలు పడాల్సి వచ్చింది. నెరవేర్చ ని హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను పలురకాలుగా ముప్పుతిప్పలు పెడుతోందన్నారు.

## జనసైనికులకు పరామర్శ



**రామచంద్రపురం, (జనస్వరం) :** రామచంద్రపురం రూరల్ జగన్నాయకుల పాలెం గ్రామంలోని జనసైనికుడి కిమిడి శ్రీనివాస్ బిల్డింగ్ పని చేస్తూ పడిపోయారు. అలాగే నక్కా ముత్తేష్ బైక్ యాక్సిడెంట్ అయ్యి గాయాలైయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ద్రాక్షారామ గ్రామం మాధవి లత హాస్పిటల్ కి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బుంగరాజు, రామచంద్రపురం రూరల్ మండల అధ్యక్షులు పోతాబత్తుల విజయ్ కుమార్, రూరల్ ప్రెసిడెంట్ గుబ్బల శ్రీనివాస్, అనిశెట్టి బాబ్జీ, బోనం శ్రీనివాస్, తోట రామకృష్ణ, పరమేష్, రాంబాబు నాయుడు కొలగాని సతీష్, పోలిశెట్టి స్వామి తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన నాయకులు భవానీ రవికుమార్ జన్మదిన వేడుకలు



**కదిరి (జనస్వరం) :** ప్రార్థించే పెదవుల కన్నా సేవించే చేతులు మిన్నా ఆ మాటను నిండుగా నమ్మే అఖిల భారత రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు, జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ప్రధాన కార్యదర్శి పీ.భవాని రవి కుమార్ పుట్టినరోజు సందర్భంగా కదిరిలో ఘనంగా నిర్వహించారు. రామ్ చరణ్ ఇవ్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాధవ గురుకులంలో ఉండే నిరాశ్రిత పిల్లలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ యువ ఫౌండేషన్ అధ్యక్షులు మంగళ మడక మనోహర్, ఉపాధ్యక్షుడు సాడగల గణేష్ రాజ్, సలహాదారులు లక్ష్మణ కుటాల, సభ్యులు పాల్గొన్నారు.

## చనిపోయిన జనసేన కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

**మదనపల్లె, (జనస్వరం) :** జనసేన పార్టీ మదనపల్లె నియోజగవర్గ జనసేన కార్యకర్త కంభం మధు గత నెలలో చిత్తూరు కొత్తపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ పీఏసీ సభ్యులు చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరి ప్రసాద్, రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామ్ దాస్ చౌదరి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి జనసేన పార్టీ యూఎస్ఏ, ఎన్నారైల తరపున రంగిశెట్టి శైలజ, అనిశెట్టి స్వామి, వారి మిత్ర బృందం తరుపున జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు జంగాల శివరాం, శ్రీమతి దారం అనిత, రాష్ట్ర చేనేత విభాగం కమిటీ సభ్యులు అడపా సురేంద్ర, జిల్లా సంయుక్త కార్యదర్శి గజ్జెల రెడ్డెప్ప, మదనపల్లె పట్టణ కమిటీ సభ్యులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# రాజోలు రైతుల సమస్యల పరిష్కరించండి

అధికారులకు వినతిపత్రం అందించిన జనసేన వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనంద్ రాజ్



**రాజోలు (జనస్వరం) :** రాజోలు మండలం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్‌కి, రైతులకు వారి మద్దతు ధర పెంపు, మద్దతు ధర నగదు రైతు ఖాతాలో సకాలంలో జమ చేయుట గురించి రాజోలు జనసేన వైస్ ఎంపిపి ఇంటిపల్లి ఆనంద్ రాజ్ వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాజోలు మండలంలోని దాళ్వా పంట రైతుల సమస్యలను తమకు తెలియజేయడంతో వాటిని అధికారులు పరిష్కారం చూపించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చానన్నారు.

**సమస్యలు :**

1) ఒక 75 కేజీల ధాన్యం పండించుటకు వరి విత్తనం నాటి నుండి కోత కోసే వరకు అయ్యే ఖర్చు 2200 రూపాయలు పెట్టుబడి అవుతుంది కానీ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర కేవలం 1470 రూపాయలు ఇస్తున్నారు.

2) గతంలో పోటస్, యూరియా ఎరువులు గతంలో ఫాటోస్ ధర 900 ఇప్పుడు ఫాటస ధర 1700 రూపాయలు పెరిగినాయి గతంలో ఎరువుల ధర కంటే ఇప్పుడు పోలిస్తే దాదాపుగా 80 శాతం పెరిగినాయి ఎరువులు కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎరువులకు కూడా రైతులకు సబ్సిడీ ఇస్తే రైతులకు పెట్టుబడి తగ్గుతుందని కోరారు.

3) వ్యవసాయ యంత్ర పరికరాలు గ్రూప్ వారికి రైతుకు అందిస్తున్నారు అవి అధికార పార్టీ వాళ్లకి సేం దు తున్నాయి. బరకాలు, స్పేర్ మిషన్లు ఈ ఈ విధముగా యంత్ర పరికరాలు, రైతులకు స్వయంగా ఇచ్చిన ఎడల రైతులకు భారం తగ్గుతుంది.

4) రైతులకు ధాన్యం కల్లలా లు ఏర్పాటు చేయవలసింది వైస్ ఎంపీపీ ఇంటి పల్లి ఆనంద రాజు, మెరక పాలెం పున్నం నాగ దుర్గ అధికారులు కోరడం జరిగింది.

## పదోతరగతి విద్యార్థులకు ఉచిత మజ్జిగ పంపిణీ



గుడివాడ, (జనస్వరం) : పదోతరగతి పరీక్షలు హాజరయ్యే విద్యార్థులందరుకు జనసైనికులు ఆల్ ద బెస్ట్ చెబుతూ ఉచిత మజ్జిగను గుడివాడ పట్టణ జనసైనికులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ విద్యార్థులందరికీ జనసేన పార్టీ తరఫున ఆల్ ద బెస్ట్ తెలుపుతూ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల విద్యార్థులకు చల్లటి మజ్జిగ అందజేసినట్లు తెలియజేశారు. పవన్ కళ్యాణ్ ఆశయాలతో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో సమాజానికి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేశారు. సేవే మార్గం ప్రేమ లక్ష్యమని ప్రజలతో దగ్గరగా ఉంటూ ప్రజా సమస్యలపైన పోరాడుతూ ఎల్లప్పుడూ ఉండాలని తెలియజేశారు. ప్రజలం దరూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ కరీం, చరణ్, పవన్, చందు, రామకృష్ణ, మెకానిక్ మూర్తి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ కార్యకర్తలు ఆత్మీయసమావేశం



అరకు, (జనస్వరం) : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలంలో జనసేనపార్టీ మండల అధ్యక్షుడు జవహర్ ఆధ్వర్యంలో జరిగిన మండల కార్యకర్తల సమావేశం నియోజకవర్గం అన్ని మండల ముఖ్యనాయకులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు మాట్లాడుతూ జనసేనపార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా క్షేత్రస్థాయిలో పార్టీని భలోపేతం చేయాలని, జనసేనపార్టీ భావజాలం, సిద్ధాంతాలు ప్రజల్లో బలంగా తీసుకుని వెళ్ళాలన్నారు. అలాగే జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేస్తున్న రైతు భరోసా యాత్రలో భాగంగా ఆత్మ హత్య చేసుకున్న రైతులకు ఒక కుటుంబానికి లక్ష రూపాయలు ఇస్తున్న గొప్ప కార్యక్రమాన్ని ప్రజలకు వివరించాలని తెలిపారు. పార్టీ భలోపేతమే లక్ష్యంగా అందరూ కలిసి గ్రామస్థాయిలో పార్టీ భలోపేతమే చేయాలని కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కమిటీ సభ్యులు కొనెడి లక్ష్మణరావు, శెట్టి ఆనంద్, శెట్టి చిరంజీవి, కోటి, సాయిబాబా, రామదాసు, ముంచంగిపుట్టు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్‌ను అందజేత



ఇచ్ఛాపురం, (జనస్వరం) : శ్రీ కాకుళం జిల్లా, కవిటి మండలం ఇచ్ఛాపురం నియోజకవర్గం దూగానపుట్టుగ గ్రామ పంచాయతీలో గల అంగన్వాడి కేంద్రంలో ఉన్నటువంటి ఒక్క ఫ్యాన్‌తో పిల్లలు ఇబ్బంది పడుతున్న కారణంగా ఇంకో ఫ్యాను అవసరం ఉందని అంగన్వాడి టీచర్ జనసేన నాయకులను కోరారు. జనసేన పార్టీ తరఫున ఒక సీలింగ్ ఫ్యాన్ అందించారు. ఈ కార్యక్రమంలో కవిటి మండలం జనసేన నాయకులు హేమా చలపతి దివాకర్, మనోజ్, శివాజీ, సిసింద్రితో పాటు జనసేన కార్యకర్తలు, వీర మహిళలు, అంగన్వాడి టీచర్ హేమలత పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇచ్ఛాపురం జనసేన పార్టీ సమన్వయకర్త దాసరి రాజు అభినందిస్తూ ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు ప్రజల ముందుకు తీసుకు వెళ్లవలసిందిగా కోరారు.

## కొత్త జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి




బాపట్ల, (జనస్వరం) : గుంటూరు జిల్లా బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాలలో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ఇంత వరకు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. వెంటనే కొత్త జిల్లాలలో దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, దీనితోపాటు చదువుకున్న దివ్యాంగులకు ఉద్యోగాలు ఆ కార్యాలయంలో కల్పించాలని సీఎం జగన్‌ని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంది వెంకట రెడ్డి, కర్లపాలెం మండలం దివ్యాంగుల నాయ కుడు గంట నాగమల్లేశ్వరరావు, షేక్ సుభాని, దేవ రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వైసీపీ మంత్రులు నోరు అదుపులో పెట్టుకోండి

### తాడేపల్లిగూడెం జనసేనపార్టీ ఇంఛార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్




తాడేపల్లిగూడెం, (జనస్వరం) : తాడేపల్లిగూడెం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొలిశెట్టి శ్రీనివాస్ విలేకరుల సమావేశం నిర్వహించారు. పవన్ కళ్యాణ్ పై విమర్శలు గుప్పిస్తున్న నలుగురు కాపు మంత్రులపై బొలిశెట్టి శ్రీనివాస్ ఘాటుగా హెచ్చరించారు. నూతన మంత్రివర్గంలో మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన నలుగురు కాపు మంత్రులకు శుభాకాంక్షలు తెలుపుతున్నామని అది మా సంస్కారం అని అన్నారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులు పవన్ కళ్యాణ్ పై ఏడవడం దేనికి సంకేతమన్నారు. సైనిక నిధికి విరాళమిచ్చినందుకా, రైతులకు రైతు భరోసా పేరుతో ఒక రైతుకి తన సొంత ఖర్చుతో లక్ష రూపాయలు ఇచ్చినందుకా, మీ ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వానికి కరోనా కష్టకాలంలో భరోసాగా ఉన్నందుకా. పవన్ కళ్యాణ్ ప్యాకేజీ స్టార్ అన్న నా కొడుకు ఎవడైనా సరే నిరూపించాలని సవాల్ విసిరారు. సినిమాలు చేస్తూ తనకు వచ్చిన దానిలో కొంత ప్రజలకు సహాయం చేయడం తప్పా! పవన్ కళ్యాణ్‌పై విమర్శలు గుప్పిస్తున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కాపు ద్రోహి అనడం నీ అవివేకానికి నిదర్శనమన్నారు. తాడేపల్లిగూడెంలో కాపు కళ్యాణ మండపానికి రూపాయి చందా ఇవ్వని నువ్వు కాపుల గురించి మాట్లాడతావా. ప్యాకేజీ ఇచ్చి మంత్రి పదవి తెచ్చుకున్న నువ్వు ప్యాకేజీల గురించి మాట్లాడితే జనం నవ్వుకుంటున్నారన్నారు. కాపులపై కేసులు పెట్టి ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన నువ్వు, కాపు విలేకరులపై కేసులు పెట్టిన నువ్వు, కాపు కులస్తుడు అయిన ఒక బిల్డర్‌ను వేధించి కోటి రూపాయలు తీసుకున్న నువ్వు కాపుల గురించి మాట్లాడతావన్నారు. నోటిపారుదల మంత్రి అంబటి రాంబాబు కూడా విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. గంట అరగంట అని చెప్పి రాసలీలలు కోసం మాట్లాడే నువ్వు విమర్శలు చేయడం దౌర్భాగ్యం అని అన్నారు. పోలవరంపై పులిచింతల కడతాను అన్న నీటిపారుదల శాఖ మంత్రి నువ్వు నీ శాఖపై అవగాహన పెంచుకోవాలి. ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ రికార్డింగ్ డాన్సులు చేస్తూ చిందులేసే రికార్డింగ్ మంత్రి నువ్వు అని ఎద్దేవాచేశారు. పవన్ కళ్యాణ్ ఫోటో కోసం లైన్లో నుంచున్న నువ్వు కూడా పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తావా. పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత లేని నువ్వుఒళ్ళు దగ్గర పెట్టుకో అని హెచ్చరించారు. మరో మంత్రి దాడిశెట్టి రాజా గోవా, శ్రీలంకలో పేకాటలు ఆడే నువ్వు కూడా విమర్శలు చేయడం దేనికి సంకేతం అని అన్నారు. జేబులో నుంచి రూపాయి సాయం చేయని మీరు మంత్రి పదవి తీసుకున్నది ప్రజలకు సేవ చేయాడానికా, పవన్ కళ్యాణ్ ని విమర్శించడానికి అన్నది మీరే తేల్చుకోవాలని లేనిపక్షంలో ప్రతిఘటన తప్పదని బొలిశెట్టి శ్రీనివాస్ హెచ్చరించారు.

## తుమ్మితే ఊడిపోయే మంత్రి పదవుల్లో ఉండే మీరా.. పవన్ కళ్యాణ్‌ను ప్రశ్నించేది ?

### వాసగిరి మణికంఠ



గుంతకల్ (జనస్వరం) : పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత దూషణలు చేసిన వైసీపీ మంత్రులపై ఘాటుగా స్పందించారు. అనంత జిల్లా జనసేన కార్యదర్శి వాసగిరి మణికంఠ. పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మా నాయకుడు "కౌలురైతు భరోసా" యాత్ర ఆంధ్ర రాష్ట్రంలో ఎప్పుడైతే మొదలు పెట్టాడో అప్పట్నుంచీ ఈ వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మా నాయకుడి యాత్రకు ప్రజల్లో అత్యంత ఆదరణ లభించడంతో జీర్ణించుకోలేని వైసీపీ కొత్త మంత్రులు వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదన్నారు. మీకు చేతనైతే ప్రజాక్షేత్రంలో ప్రజలు మీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు ఆర్టీసీ చార్జీల పెంపు, విద్యుత్ బిల్లుల పెంపు, కరెంటు కోతల వలన పడుతున్న ఇబ్బందులు పరిష్కారానికి కృషి చేస్తూ మీ చిత్తశుద్ధి నిరూపించుకోండి లేదా మీరు ఇచ్చిన ఎన్నికల హామీలు ప్రత్యేక హోదా, ఉక్కు కర్మాగారం, విభజన హామీలు చట్టంలో పొందుపరచిన అంశాలపై పోరాటాలు చేయండి. ఇంకా మీ వైసిపి పాలనలో ఆకాశాన్నంటు తున్న నిత్యవసర వస్తువుల ధరలు ఉప్పు, పప్పు, బెల్లం, కంది బెల్లు ధరలు తగ్గించడానికి కృషి చేయ ండి. భవన నిర్మాణ రంగం కుదేల్ అవడానికి కారణమైన ఇసుక, ఐరన్, సిమెంటు ధరలు తగ్గించ డానికి ప్రత్యేక చర్యలు గురించి ఆలోచన చేయండి. మీరు ఎన్నో సార్లు ప్రగల్భాలు పలికిన మూడు రాజధానుల ఎప్పుడు కంప్లీట్ చేస్తారో ప్రజలకు వివరణ ఇవ్వండి. రాష్ట్రంలో ఆడపిల్లల మీద అత్యాచా రాలు పెరుగుతున్నాయి వాటి పైన చర్యలు తీసుకోండి, కొత్త రోడ్లు వేయండి, మీరన్న దశలవారీ మద్య పాన నిషేధం గురించి, జాబ్ క్యాలెండర్ నోటిఫికేషన్ గురించి, సీపీఎస్ రద్దు, ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులు కుటుంబాలను ఎలా ఆదుకోవాలి ఆలోచన చేయండి. నిర్మాణాత్మకంగా ప్రభుత్వ విధానాలు, పాలసీలపై ప్రశ్నిస్తుంటే మీరు మూడు పెళ్లిళ్ల గురించి మాట్లాడడం మేము హేయమైన చర్యగా జనసేన భావిస్తోంది. ఇకమీదట ఇలాంటి పనికిమాలిన విమర్శలు చేస్తే మిమ్మల్ని రోడ్లపై కూడా తిరగనివ్వం, తుమ్మితే ఊడిపోయే పదవుల్ని పెట్టుకొని మీరు మాట్లాడకండి అని వాసగిరి మణికంఠ వైసిపి నాయకులను ఘాటుగా హెచ్చరించారు.

## కాపు కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేయమని చెప్పండి

కదిరి, (జనస్వరం) : రాష్ట్రంలో కొత్తగా పాలేరు ఉద్యోగం తీసుకున్న గుడివాడ అమర్నాథ్, అంబటి రాంబాబు, దాడిశెట్టి రాజా, మెట్టు సత్యనారాయణ మీరు నిజంగా కాపు పుట్టుక పుట్టి ఉంటే ముందు మీ ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి ఆయన ఎన్నికల హామీగా కాపు కార్పొరేషన్ కు సంవత్సరానికి రెండు వేల కోట్లు ఇస్తానన్న ఎన్నికల హామీని నెరవేర్చమనండి. ఇప్పటికి ఆరు వేల కోట్లు కాపు కార్పొరేషన్‌కు నిధులు జమ చేసి, అలాగే ఇప్పటికే రెండుసార్లు కాపు కోర్పొరేషన్ చైర్మన్‌లను నియమించారు. గతంలో కార్పొరేషన్‌కు చైర్మన్‌ను మాత్రమే నియమించారు. డైరెక్టర్లును నియమించలేదు. ఇప్పుడు ఐదు జిల్లాలకు డైరెక్టర్ లు లేరు. జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాల కన్నీళ్ళు తుడవడానికి తన స్వంత డబ్బులు 30 కోట్లు ఇస్తున్న వ్యక్తిని మీరు వ్యక్తిగత దూషణలు చేయడం సరి కాదని ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఆయనకు ప్రజల్లో పెరుగుతున్న మద్దతును చూసి ఓర్వలేక అలాగే మీ పార్టీ ప్రతిష్ట రోజు రోజుకు దిగజారడం సహించలేక, వ్యక్తిగత దూషణలు చేస్తున్నారు. మీకు చేతనైతే ప్రభుత్వం తరపున 3000 ఆత్మహత్యలు చేసుకున్న ఒక్కొక్క కుటుంబంకు 7 లక్షల రూపాయలు వాళ్ళ బ్యాంకు ఖాతాలలో జమ చేయండి. ముందు అవన్నీ నెరవేర్చి ఆ తర్వాత పవన్ కళ్యాణ్‌ని విమర్శించండి. అంతేగాని పిచ్చి పిచ్చి కూతలు కూస్తే చూస్తూ ఊరుకోమని కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ తెలియజేశారు. రాప్తాడు ఇంచార్జ్ పవన్ కుమార్, కదిరి రూరల్ మండలం అధ్యక్షుడు చిల్లా మహేష్, జిల్లా కార్యక్రమాల నిర్వాహణ కమిటీ సభ్యులు కుటాల లక్ష్మణ్, అంజిబాబు, చెక్క రమ ణ, లోకేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## దళిత ద్రోహి మంత్రి ఆదిమూలపు సురేష్

### పెదపూడి విజయ్ కుమార్ ధ్వజం



ఒంగోలు (జనస్వరం) : ఒంగోలులోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ జన సేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేవలం జగన్ మెప్పు పొందటానికి ఆదిమూలపు సురేష్ పవన్ కళ్యాణ్ గురించి వ్యాఖ్యానించడం జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. పవన్ కళ్యాణ్ ఎప్పుడో చెప్పారు ప్రజల్ని పల్లకీ ఎక్కించడానికి జనసేన పార్టీ పని చేస్తుందని. పవన్ కళ్యాణ్‌కి ఒక జండా ఎజెండా లేదు ఇతని పల్లకి ఎక్కించడానికి జనసేన పార్టీ పనిచేస్తుందని చెప్పి వ్యాఖ్యానించడం మంత్రి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రం మొత్తం మీద దాదాపు నాలుగు వేల మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఇంతవరకు ప్రభుత్వం తరఫున వారికి భరోసా కల్పించకపోవడం దౌర్భాగ్యమన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చనిపోయిన కౌలు రైతు కుటుంబాలకు అండగా ఉండడం కోసం కౌలు రైతు భరోసా యాత్ర చేస్తున్నారు. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్‌కి జనసేన పార్టీకి ప్రజల్లో పెరు గుతున్న ఆదరణను చూసి తట్టుకోలేక ఇలాంటి చౌక బారు వ్యాఖ్యలు చేయడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి పాకనాటి గౌతమ్ రాజ్ మాట్లాడుతూ సాక్షాత్తు మంత్రి ప్రాతిని ధ్యం వహిస్తున్న ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎంతో మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకుంటే వారిని పట్టించుకున్న పాపాన పోలేదు. వైఎస్సార్ జల కళ పేరుతో ఉచిత బోర్లు వేపిస్తానని హామీ ఇచ్చి రైతుల ను నిలువునా మోసం చేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు వైఎస్సార్ బీమా కింద అందించా ల్సిన ఏడు లక్షల రూపాయలు కూడా అందించాలి వస్తుందని ఆ మరణాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ప్రభుత్వం వ్యవహరించింది. ఆదిమూలపు సురేష్ గతం లో విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆ శాఖలో దాదా పు 1800 కోట్ల పైచిలుకు అవినీతి జరిగిందనేది సమాచారం. వీళ్ళు కూడా పవన్ కళ్యాణ్ గురించి విమర్శించడం హాస్యాస్పదమన్నారు. పవన్ కళ్యాణ్ మీద ఇలా ంటి చౌకబారు వ్యాఖ్యలు చేయడం ఇకనైనా మానుకుని వారి కి ఇచ్చిన శాఖని వారి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే విధంగా చేయాల్సిందిగా మంత్రి సూచిస్తున్నామన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ పాల్గొన్నారు.

# ఇది రుయా హాస్పిటల్ లా? లేక వైసిపి హాస్పిటల్ లా?

- తిరుపతి రుయా ఆసుపత్రి రాష్ట్రానికే తలమానికం
- కానీ అక్కడ జరుగుతున్న సంఘటనలు మాత్రం దురదృష్టకరం
- తిరుపతి జనసేనపార్టీ ఇంఛార్జ్ కిరణ్ రాయల్



**తిరుపతి, (జనస్వరం) :** తిరుపతి ప్రెస్ క్లబ్ నందు మీడియా సమావేశంలో కిరణ్ రాయల్ జనసేన తిరుపతి అసెంబ్లీ ఇంఛార్జ్ మాట్లాడుతూ రుయాలో వేసిన ప్రతి టెండర్ వైసిపి నేతలు హస్తగతం చేసుకున్నారు. ఒక చిన్న బిడ్డ చనిపోతే అక్కడ అంబులెన్స్ మాఫియా అరాచకం సృష్టించారు. ఆ బాలుడు తండ్రిని డిమాండ్ చేసిన 20 వేల రూపాయల్లో ఎంతమందికి వాటాలు వెళ్తున్నాయి. ఇందులో వైసిపి నేతలు హస్తం ఉందా? అని అన్నారు. తిరుపతిలోని కార్పొరేటర్లు 50 రూపాయల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. నిన్న జరిగిన ఘటనలో దళిత సామాజిక వర్గనికి చెందిన అధికారిని సస్పెండ్ చేశారు. కానీ అదే వైసిపి సామాజిక వర్గానికి చెందిన వారిపై చర్యలు తీసుకోగలరా? అని ప్రశ్నించారు. గతంలో రుయా ఆస్పత్రిలో ఆక్సిజన్ లేక చనిపోతే వైసిపి నేతలు చెప్పిన వారికి మాత్రమే నష్టపరిహారం ఇచ్చారు. చలివేంద్రం ప్రారంభోత్సవానికి మంత్రులు, ఎమ్మెల్యేలు వెళ్తారు కానీ రుయాలో మీ అవినీతి కారణంగా దురదృష్ట సంఘటన జరిగితే అక్కడికి వచ్చే నాధుడే లేడు. వైద్య శాఖ మంత్రికి ఐటీ శాఖ మంత్రి ఇచ్చి ఉంటే బాగుండేది. ఆమె సోషల్ మీడియాలో తప్ప పరోక్షంగా పని చేయరు కనుక, తిరుపతి మెటర్నిటీ ఆసుపత్రిలో దొంగలు ఎక్కువైయ్యారు. అక్కడ ఆడ బిడ్డ పుడితే ఒక రేటు, మగ బిడ్డ పుడితే ఒక రేటు అక్కడ సిబ్బందికి ఇవ్వాలని అన్నారు. తిరుపతి రుయా ఆసుపత్రిలో ఒపి తీసుకొని వెళ్తే, డెత్ సర్టిఫికెట్ తో బయటకు వస్తున్నారు. తిరుపతి రుయా వైద్యులు, వారి సొంత ప్రైవేట్ ఆసుపత్రులకు రోగులను పంపిస్తూ దోచుకుంటున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ రుయా ఘటన దురదృష్టకరమని అంబులెన్స్ మాఫియా వెనుక రాజకీయ నాయకులు ఉన్నారని పేర్కొన్నారు. సంబంధం లేని అధికారిని సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారు. నిర్దేశించిన ధరలు ఎందుకు నిర్ణయించడం లేదు, ఎవరెవరికి ఎంతేత కమిషన్ వెళ్తోంది అని అన్నారు.రాజేష్ యాదవ్ మాట్లాడుతూ ధర్మసుపత్రిలో ధర్మము లేదు, అడుగడుగునా చేతివాటం చూపిస్తున్నారు. ఒక రోగి ఆరోగ్యం బాగాలేక, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళలేక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే అక్కడ కార్పొరేట్ ఆసుపత్రి తరహాలో దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలను జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మధు బాబు, బాబ్జి, సుమన్ బాబు, హేమ కుమార్, రాజేష్ లు పాల్గొన్నారు.

## జనసైనికులను నాయకులుగా చేయడమే లక్ష్యం

- జనసైనికులే పార్టీకి పట్టుకొమ్మలు
- మండల నాయకత్వం బలోపేతం దిశగా అడుగులు
- జనసేన నాయకులు యుగంధర్ పొన్న



**వెదురుకుప్పం, (జనస్వరం) :** వెదురుకుప్పం మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న హాజరై, మాట్లాడుతూ జనసైనికులు నాయకులుగా చేయడమే లక్ష్యమని తెలియజేశారు. రాబోయే రోజుల్లో జనసైనికులే పార్టీకి పట్టుకొమ్మలని ఉద్ఘాటించారు. మండల నాయకత్వాన్ని బలోపేతం చేసి ప్రజల పక్షాన, ప్రజా క్షేమం కోసం పోరాటం చేసే దిశగా అడుగులు వేయాలని దిశానిర్దేశం చేశారు. రేపటి నుండి మూడు రోజులపాటు జరిగే జనసైనికుల కోసం జనసేన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసి, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందని, నిత్యావసర సరుకులు మొదలుకొని, నిత్యం వాడే వస్తువులు వరకు ధరలు ఆకాశాన్ని అంటిందని ఎద్దేవా చేశారు. జనసేన పార్టీ ప్రశ్నించే స్థాయి నుంచి ప్రస్తుతం అధికారం చేపట్టే స్థాయి ఎదిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పురుషోత్తం, గౌరవ అధ్యక్షులు మధు, ప్రధాన కార్యదర్శి సతీష్, వెంకటముని, సీనియర్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, జనసైనికులు ఉదయ్, అజయ్, హరీష్ పాల్గొన్నారు.

## కరెంటు కోతలతో పదోతరగతి విద్యార్థులకు కష్టాలు



**పాలకొండ, (జనస్వరం) :** పార్వతీపురం జిల్లా పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండల బొడ్లపాడు గ్రామంలో టెన్త్, ఇంటర్ విద్యార్థులు పరీక్షల కొరకు కరెంటు కొరతలు వల్లన ఇలా డాబాలు పైకి ఎక్కి విద్యార్థులు ఒక చోటకి చేరి కొవ్వొత్తులు వెలిగించుకొని చదవవలసిన పరిస్థితి ఏర్పడిందని జనసేన నాయుకులు వజ్రగడ రవికుమార్ జానీ తెలిపారు. మరి ఎప్పటికప్పుడు కరెంట్ ఆగిపోతుందని ఆవేదన చెందుతున్నారు. పరీక్ష సమయంలో కూడా కరెంట్ లేకపోతే ఏ విధంగా చదవగలరు ఎలా పాస్ అవ్వగలరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మరి విద్యార్థులు దృష్టిలో పెట్టుకొని పది, ఇంటర్ పరీక్షలు పూర్తియ్యే వరకు కరెంటు కొరత అనేది ఉండకూడదని విద్యార్థులు అలాగే వారి తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. దీనిని జనసేన పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. కరెంటు కొరత లేకుండా విద్యార్థులు పరీక్షలకు కరెంటు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండాలని జనసేన తరపున డిమాండ్ చేశారు.

## పవన్ కళ్యాణ్‌పై రాష్ట్ర మంత్రులు వ్యక్తిగత దూషణలు మానుకోండి



**కదిరి (జనస్వరం) :** ఆత్మహత్య చేసుకున్న 3000 కౌలు రైతుల కుటుంబాలకు పవన్ కళ్యాణ్ తన స్వంత డబ్బులు ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు ఇస్తున్నారని కదిరి జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో జనసేన నాయకులు మాట్లాడారు. కదిరి ఇంచార్జ్ భైరవ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున చనిపోయినా కౌలు రైతు కుటుంబాలకు 7 లక్షల రూపాయలు వారి ఖాతాలలో వేసి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ విమర్శన చేయాలని హితువు పలికారు. ప్రభుత్వం చేయలేని పనిని మా అధ్యక్షులు చేస్తే రాష్ట్ర వైసీపీ మంత్రులు వ్యక్తిగత దూషణలు చేస్తారా ? మీరు ఇలాగే వ్యక్తిగత దూషణలు చేస్తే మేము కూడా చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. గతంలో పెద్దపాలేరును అని పేర్ని నాని వచ్చి ఇలాగే విమర్శించినారు. ఇప్పుడు ఏమయ్యారో ఒకసారి చూడండి. ఇప్పుడు మీరు కొత్తగా పాలేరు ఉద్యోగం తీసుకొని పవన్ కళ్యాణ్ ను విమర్శించడానికి వచ్చారు. రెండు సంవత్సరాల తర్వాత మీరు ఏమవుతారు ఒకసారి చూసుకోండని హెచ్చరించారు. కొత్తగా మంత్రి పదవిలోకి వచ్చారు. మీరు ప్రజలకు ప్రజాసేవ చేయాల్సి ఉంటుంది. వాటిపై సమీక్షలు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించాలి కానీ కేవలం విమర్శల కొరకే మంత్రి పదవులు తీసుకున్నట్లు ఉన్నారు. ఇది ఇలాగే కొనసాగితే తొందర్లో మిమ్మల్ని వీధుల్లో రాళ్లతో తరిమి తరిమి కొడతారని అలాంటివి జరగకుండా ముందుగా జాగ్రత్త పడాలని తెలియజేశారు. రాప్తాడు జనసేన ఇంచార్జ్ సాకే పవన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యావసర సరుకులు, సామాన్యుడి కనీస అవసరాలు, విద్యుత్ ఛార్జీలు, బస్ ఛార్జీలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ముందు వీటిని అదుపులో పెట్టాలని లేనిచో ఆంధ్ర రాష్ట్రం మరో శ్రీలంక అయ్యే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. వైసీపీ మంత్రులు ఇలాగే పవన్ కళ్యాణ్ మీద దిగుడు జారుడు మాటలు మాట్లాడితే మేము సహించేది లేదని హెచ్చరించారు. రానున్న రోజుల్లో ప్రజలే వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి రూరల్ మండల అధ్యక్షుడు మహేష్, కుటాల లక్ష్మణ్, చెక్క రమణ, అంజిబాబు, ఈటె లోకేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలోకి కాంగ్రెస్ నాయకులు జమ్ము ఆదినారాయణ



**చీపురుపల్లి, (జనస్వరం) :** ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన చీపురుపల్లి నియోజకవర్గానికి చెందిన జమ్ము ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఉత్తరాంధ్ర జనసేన పార్టీ కార్యాలయంలో జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ సమక్షంలో, సుంకు వెంకటేశ్వరరావు అధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, చీపురుపల్లి నియోజకవర్గ నాలుగు మండలాల జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**పుంగనూరు, (జనస్వరం) :** జనసేన పార్టీ పుంగనూరు నియోజగవర్గ జనసేన కార్యకర్త చైతన్య గత నెలలో జరిగిన చిత్తూరు కొత్తపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ పీఏసీ సభ్యులు చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరి ప్రసాద్, కార్య దర్శి పగడాల రమణ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే జనసేన పార్టీ యూఎస్ఏ, ఎన్నారైల తరుపున రంగిశెట్టి శైలజ, అనిశెట్టి స్వామి వారి మిత్ర బృందం తరుపున ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు అమర్ నారాయణ, రాయల దక్షిణ కోస్తా పార్లమెంటరీ కమిటీ సభ్యులు మై ఫోర్స్ మహేష్, మండల అధ్యక్షుడు విరూపాక్షి, జనసేన నాయకులు గాజుల నరేష్, హరి నాయక్, చంద్ర, నందు, శీన, మురళి, బాలాజీ నాయక్, టీవీ.రమణ, జగదీష్, చౌడప్ప, జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.



## పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా

**అనంతసాగరం, (జనస్వరం) :** నెల్లూరు జిల్లా, అనంతసాగరం మండలం పడమటి కంభంపాడు పంచాయతీలోని అనంత సాగరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ మహబూబ్ మస్తాన్ ఆధ్వర్యంలో 15 పేద ముస్లిం కుటుంబాలకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫా (కానుక) నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు షేక్ మస్తాన్, అనంత సాగరం మండల ప్రధాన కార్యదర్శి షేక్ సైఫుల్లా, మండల కార్యదర్శులు గంగుల పెంచల రావు, హరీష్ పాల్గొన్నారు.

## గురువులను సత్కరించిన చిరంజీవి యువత



**విజయనగరం, (జనస్వరం) :** అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపకులు, రవణం స్వామి నాయుడు పిలుపు మేరకు మెగాస్టార్ చిరంజీవి, మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన "ఆచార్య" చిత్రం విడుదల సందర్భంగా బుధవారం కామాక్షి నగర్, శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో 9 మంది గురువులకు సన్మాన కార్యక్రమాన్ని విజయనగరం జిల్లా చిరంజీవి యువత, అంజనీపుత్ర చిరంజీవి ప్రజా సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ ప్రపంచంలోనే మెగాభిమానులను సేవా మార్గంలో నడిపించడమే కాకుండా, ఆధ్యాత్మిక మార్గమైతేనేమి, సంస్కారమంతమైన, విలువలుతో కూడిన సాంప్రదాయాలతో మెగాభిమానులను పోషించే ఘనత కేవలం మెగాఫ్యామిలీ అభిమానులకే చెల్లుతుందని, కేవలం అఖిల భారత చిరంజీవి యువత, వ్యవస్థాపకులు రవణం స్వామి నాయుడు సారథ్యంలో ఇటువంటి మహోన్నతమైన గురువులను సత్కరించే బృహత్కర కార్యక్రమం నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా మెగాభిమానులంతా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా చిరంజీవి యువత, జన సేన నాయకులు, అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవసంఘం అధ్య క్షులు కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి, జిల్లా చిరంజీవి యువత డిజిటల్ కోఆర్డినేటర్ లోపింటి కళ్యాణ్, జనసేన యువ నాయకుడు క్లబ్ ఉపాధ్యక్షులు చెల్లూరి ముత్యాల నాయుడు, కోశాధికారి పళ్లెం కుమా రస్వామి, సభ్యులు అలబోయిన శివ, పతివాడ శ్రీను పాల్గొన్నారు.

# అంధకారంలో ఆంధ్రప్రదేశ్

- రోడ్లు, కరెంటు, నీరు లేక ఏపీలో నరకం, పదోతరగతి పబ్లిక్ పరీక్షల విద్యార్థులకు కష్టాలు
- తెలంగాణ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యల్ని స్వాగతిస్తున్నాం కిరణ్ రాయల్
- మన రాష్ట్రాన్ని నవ్వుల పాలు చేశారని తిరుపతి జనసేనపార్టీ ఆగ్రహం
- తిరుపతి జనసేనపార్టీ ఇంఛార్జ్ కిరణ్ రాయల్



**తిరుపతి, (జనస్వరం) :** వైసీపీ ప్రభుత్వం (దోపిడి రాజ్యం) వచ్చాక మన ఆంధ్రప్రదేశ్ లో రోడ్లు, కరెంటు, నీరు లేక ప్రజలు నరకాన్ని అనుభవిస్తున్నారని, ఈ పరిస్థితిని చూసి పక్క రాష్ట్రాల వారు మనపై జాలిపడి, నవ్వుకుంటున్నారని జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ విమర్శించారు. ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన మీడియాసమావేశంలో జనసేన నాయకులు రాజా రెడ్డి, డా.బాబు, బాబ్జి, సుమన్ బాబు, మునిస్వామి, బలరాం, మనోజ్ తదితరులతో కలిసి కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ మంత్రి సీఎం కేసీఆర్ తనయుడు కేటీఆర్ మన రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, దయనీయస్థితిలో ఆంధ్ర ప్రదేశ్ కొట్టుమిట్టాడుతోందని చేసిన వ్యాఖ్యలను తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ కరోనా(లాక్ డౌన్) 3 సంవత్సరాల కాలం పాటూ పాఠశాలలు సరిగా నిర్వహించక పోవడంతో విద్యార్థులు నష్టపోయారని, అలాంటి పరిస్థితులలో ఈ సారి పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కరెంటు కోతతో ఇబ్బందులు పడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని తిట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రోడ్లు అధ్వానంగా తయారైతే, రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో జనసేన ఆధ్వర్యంలో బిచ్చమెత్తి రోడ్లు వేయించామని గతాన్ని గుర్తుచేశారు. ఈ వేసవి తాపంతో సామాన్యులు కష్టాలు పడుతుంటే తాగడానికి నీరు కూడా సరఫరా చేయని స్థితిలో ప్రభుత్వం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షల పేపర్ లీక్ అయితే సంబంధిత వారి పేర్లను బహిర్గతం చేయకపోవడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. ఈ చేతగాని సీఎం జగన్ పరిపాలన ఇంకెన్నాళ్లు అని ప్రజలు బాధపడుతున్నారన్నారు. చేతగాని వైసీపీ ప్రభుత్వం గద్దె దిగితే రాష్ట్రం బాగుపడుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పరిశ్రమలు లేక ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఆకలి మంటలు అనుభవిస్తున్నారని ధ్వజమెత్తారు.

## ఆర్టీసీ చార్జీలు, విద్యుత్ చార్జీల మోత తగ్గించాలి

### ఉరవకొండ జనసేనపార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ



**ఉరవకొండ, (జనస్వరం) :** పేద, మధ్య తరగతి ప్రజల మీద ఆర్టీసీ, విద్యుత్ చార్జీల భారం మోపుతూ సీఎం జగన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని "బాదుడే బాదుడు" అంటూ ఉరవకొండ జనసేనపార్టీ ఆధ్వర్యంలో టవర్ క్లాక్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ఆ తర్వాత డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి రవాణా సాధనం ఆర్టీసీ బస్సు అని, ఇప్పుడు ఆర్టీసీ చార్జీలు పెరగటం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలపై తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, ఆ రోజు ముఖ్యమంత్రి మాది ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని చెప్పి, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసుకుని ఈరోజు డీజల్ రేట్ పెరిగిందని డీజల్ సెస్ పేరుతో ఆర్టీసి ఛార్జీలు పెంచడం న్యాయమా అని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజల కోసం డీజిల్ సబ్సిడీని ప్రభుత్వమే భరించి ఆర్టీసి చార్జీలు తగ్గించాలని లేని పక్షంలో ఉద్యమాన్ని గ్రామ స్థాయిలోకి తీసుకెళతామని తెలియజేశారు. పాదయాత్రలో, ఓదార్పు యాత్రలో అలాగే ఎన్నికల హామీలను తుంగలో తొక్కి ఈరోజు ఆస్తి పన్ను, చెత్త పన్ను, అలాగే నవరత్నలకు కూడా రకరకాల నిబంధనలు పెట్టి తూట్లు పొడుస్తూ ఎగ్గొట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇదంతా మానుకోవాలని లేదంటే ప్రజావ్యతిరేకతను చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అజయ్ కుమార్, ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్ర శేఖర్, వజ్రకరూరు మండల అధ్యక్షుడు కేశవ జనాల, విడపనకల్లు మండలం అధ్యక్షుడు తలారి గోపాల్, కూడేరు మండల అధ్యక్షుడు నగేష్, గుడిసెల రాజేష్, అబ్దుల్లా, హరీష్ శంకర్ నాయక్, సూర్యనాయక్, రమేష్, దేవేంద్ర, భోగేష్, హుస్సేన్, మణికుమార్, విడపనకల్లు మండలం జనసైనికులు భద్ర, ప్రసాద్, రాజేష్, లోకేష్ సమర, ఎల్లప్ప, భీమ రాము, వజ్రకరూరు మండల జనసైనికులు సూర్యనారాయణ, రవి, జగదీశ్, జిలన్, రవి నాయక్, కుమార్ నాయక్, రవి నాయక్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జనసేన జెండా ఆవిష్కరణ



**అనకాపల్లి, (జనస్వరం) :** నియోజకవర్గంలో కశింకోట మండలం ఏనుగుతుని గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంఛార్జ్ పరుచూరి భాస్కరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో భాస్కరరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభు త్వం అరాచకాలను ప్రజలు చూస్తున్నారు. అలాగే మంత్రి గుడివాడ అమర్నాథ్ రాబోయే రోజుల్లో అనకాపల్లి ప్రజలు బుద్ధి చెప్పుతారన్నారు. కౌలు రైతుల కొరకు పవన్ కళ్యాణ్ చేస్తున్న కౌలు రైతు భరోసా యాత్రను చూసి వారలేని మంత్రులు, ఎమ్మెల్యేలు పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగతంగా ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని అనకాపల్లి ఇంఛార్జ్ పరుచూరి భాస్కర రావు అన్నారు. అనంతరం అనకాపల్లి మండలం వేటజంగాలపాలెం గ్రామంలో పరదేశ మాంబ తల్లి పండుగలో జనసైనికుల ఆహ్వానం మేరకు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, భారీసంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్షకు జనసేన మద్దతు

**అచ్యుతాపురం, (జనస్వరం) :** గ్రామం మధ్య నుండి ఐఓసిఎల్ కేంద్రానికి విద్యుత్ సరఫరా కోసం చేపట్టిన విద్యుత్ టవర్ లైన్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర, శ్రీదేవి దంపతులు గ్రామస్థులతో కలిసి గురువారం ఆమరణ దీక్ష చేపట్టారు. ఈ శిబిరాన్ని స్థానిక డి.ఎస్.పి కదలి వెంకటేశ్వరరావు, కోరుకొండ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి, గోపవరం తహశీల్దార్ పోసిబాబు, గోకవరం ఎస్సై నాగబాబు తదితరులు సందర్శించి దీక్ష విరమించాలని సూచిస్తూ చర్చలు జరిపారు. ప్రస్తుతం నిర్మాణం జరుగుతోందని ఉన్నత అధికారులు ఆదేశాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాటంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామం మధ్య నుండి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయవద్దని అధికారులకు వినతి పత్రం ఇదివరకే అందజేశామన్నారు. ప్రత్యామ్నాయ మార్గంలో దగ్గరి దారిలో ఈ లైన్ నిర్మాణం చేయడం వల్ల గ్రామానికి ఇబ్బంది ఉండదని తెలియజేసినట్లు వివరించినట్లు తెలిపారు. అయినప్పటికీ నిర్మాణ పనులు చేపట్టారని తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఈ పనులు నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లల వెంకన్నబాబు, పలువురు గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



## పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి

### విశాఖ జనసేనపార్టీ ఆధ్వర్యంలో నిరసన



**విశాఖపట్నం, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇంఛార్జ్ పసుపులేటి ఉషాకిరణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు, అప్రకటిత విద్యుత్ కోతలకు నిరసనగా 24వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థిని అడబాల లక్ష్మి సమక్షంలో గుర్ద్వార జంక్షన్ నుండి ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్ కార్యాలయం వరకూ రోడ్లు ఊడుస్తూ నిరసన తెలియజేశారు. అనంతరం సి.ఎం.డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షురాలు దుర్గా రెడ్డి, నాయకులు వెంకటేష్, నీరుకొండ దివాకర్, బోడసింగి శ్రీధర్, రంగారావు, సాగర్, ముమ్మిన నాగమణి, త్రివేణి, కళ, గారపాటి లక్ష్మి, నూకరాజు, పడాల పరమేష్ పెద్ద ఎత్తున జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## తిరుమల - తిరుపతి పవిత్రతను కాపాడండి

### - తిరుపతిలో నిబంధనలు ఉల్లంఘించి బ్యానర్లు, హోర్డింగ్లు పెట్టిన టీటీడీ ఛైర్మన్

**తిరుపతి, (జనస్వరం) :** అధికారం మాదికనుక తిరుపతి పట్టణంలో మా పార్టీ వారి బ్యానర్లు, హోర్డింగ్లు మాత్రమే ఉండాలనే ధోరణితో వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్న తీరును పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ ఉన్న కొన్ని హోర్డింగ్‌లను మీరు వచ్చిన వెంటనే తొలగించారు. అదేవిధంగా తిరుపతి పరిసర ప్రాంతాలలో టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి హోర్డింగ్లను తొలగించి తిరుపతి ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం విలువలను కాపాడాలని నగర కమిషనర్ కి వినతి పత్రం అందజేసి మీడియాతో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రాజా రెడ్డి రెడ్డి, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నాయకులు మాట్లాడుతూ జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నగరంలో కొన్ని ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన వెంటనే తొలగించారు. మీకు ఒక న్యాయం మాకు ఒక న్యాయమా అని వారం రోజులు గడువులోగా ఈ ఫ్లెక్సీలను తొలగించాలి, లేని పక్షంలో మేమే నగరంలో వెలసిన ఫ్లెక్సీలను తొలగిస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు, రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పేదలపై భారం తగ్గించే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా?

### చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత



**చిత్తూరు, (జనస్వరం) :** గత ప్రభుత్వంలో రేషన్ దుకాణాల ద్వారా కుటుంబ సభ్యులకి ఐదు కిలోల చొప్పున బియ్యం కార్డుకు రెండు కిలోల కందిపప్పు,, అర కిలో చక్కెర, కిలో గోధుమపిండి, కిలో ఉప్పు ఇచ్చేవారు. బియ్యం వద్దు అనుకొనే వారికి బదులుగా చిత్తూరు అనంతపురం జిల్లాలో రాగులు కర్నూలు కడప కృష్ణా జిల్లాల్లో జొన్నలు పంపిణీ చేసేవారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక కుటుంబ సభ్యులకు 5 కిలోల బియ్యం కార్డులకు అరకిలో చక్కెర ఇస్తున్నారు. నెలకు 2 కిలోలు ఇచ్చే కందిపప్పు కిలో చేశారు. కందిపప్పు పై 68% శాతం పంచదార పై 70% శాతం చొప్పున ధరలు పెంచారు. అది కార్డు దారులు అందరికీ ఇవ్వడం లేదు. గోధుమ పిండి, రాగులు, జొన్నలు తీసేశారు. వంటనూనెల ధరలు వాటిని ఆలోచన కొరవడింది కనీసం కూడా ఇవ్వడం లేదని అన్నారు. ప్రజాసంకల్పయాత్రలో జగన్ మోహన్ రెడ్డి ప్రజలను ఆదుకుంటామని చెప్పిన వాగ్దానాలు ఇప్పుడు ఏమైనాయని అన్నారు. కచ్చి తంగా పెరుగుతున్న ధరలను తగ్గించాలి రేషన్ ద్వారా నిత్యావసర వస్తువులు అందించి పేదలను ఆదుకోవాలని జనసేన తరపున కోరుతున్నామని అన్నారు.

## డ్వాక్రా మహిళల అభయహస్తం పథకం రద్దు చాలా దారుణం

### రాజోలు జనసేనపార్టీ వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు

**రాజోలు, (జనస్వరం) :** రాష్ట్రంలో డ్వాక్రా మహిళల దగ్గర అభయ హస్తం సంవత్సరానికి 385 రూపాయలు తీసుకున్న అభయ హస్తం రద్దు చేశారంటూ రాజోలు వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు సర్కార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రాజోలు మండలం చింతలపల్లి గ్రామంలో సున్నా వడ్డీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆనంద్ రాజు మాట్లాడుతూ అభయ హస్తం పథకాన్ని మళ్లీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పొదుపు సంఘాలను బలోపేతం చేయడానికి మహిళా అండగా ఉండేందుకు అభయ హస్తం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరు గార్చిందని దుయ్య బట్టారు. మహిళలకు ఆర్థిక భరోసా లేకుండా చేశారని నిప్పులు చెరిగారు. ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఉంచుకుని అభయ హస్తం పథకాన్ని మరోసారి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే డ్వాక్రా మహిళలకు అభయ హస్తం ఉన్న మహిళలకు ఎవరైనా మరణించినా వారికి ఆర్థికంగా భరోసా కల్పించాలని, గతంలో ఎవరైనా మరణించిన 30,000 వేల రూపాయలు ఇచ్చేవారని అది ఇప్పుడు ప్రభుత్వం రద్దు చేసిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# అబద్ధపు హామీలు.. మోసపూరిత మాటలు.. కుట్రపూరిత ప్రకటనలు..

- ఇదే వైసీపీ మూడేళ్ల పాలన
- సిబిఐ దత్తపుత్రుడు జగన్ రెడ్డి పాలనలో ప్రతి రైతు కుటుంబం కన్నీరు పెడుతోంది
- మూడేళ్ల పాలనలో మూడు వేల మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు
- ఇంతకు మించి రైతు ద్రోహం ఏముంది?
- పవన్ కళ్యాణ్ యాత్రతోనే దున్నపోతు ప్రభుత్వంలో చలనం
- పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో తెలియని వ్యక్తి నీటిపారుదల శాఖ మంత్రి
- సంజనా - సుకన్య ప్రాజెక్ట్ అంటే అరగంటలో పూర్తి చేస్తారేమో?
- సీబీఐ దత్తపుత్రుడు.. బాత్రూమ్ లో బాబాయ్.. సంజనా సౌఖ్యమా.. సినిమాలు తీస్తాం
- పవన్ కళ్యాణ్ రైతు మిత్రుడు అయితే.. జగన్ రెడ్డి రైతు వంచకుడు
- జనసేన అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్

విజయవాడ, (జనస్వరం) : అబద్ధపు హామీలు. మోసపూరిత మాటలు.. కుట్ర పూరిత ప్రకటనలు.. వైసీపీ ప్రభుత్వ మూడేళ్ల పాలనలో హైలెట్స్ అని జనసేన పార్టీ అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు శ్రీ పోతిన వెంకట మహేష్ స్పష్టం చేశారు. వైసీపీ మూడేళ్ల పాలనలో మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారనీ, రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబం కన్నీరు పెడుతోందన్నారు. పవన్ కళ్యాణ్ కౌలు రైతు భరోసా యాత్రతో వైసీపీ ప్రభుత్వంలో భయం మొదలయ్యిందని, అందుకే మూడేళ్ల నుంచి గుర్తుకు రాని కౌలు రైతులు ఇప్పుడు గుర్తుకు వచ్చారని స్పష్టం చేశారు. అన్ని రకాలుగా రైతుల్ని ఇబ్బందిపెడుతున్న ముఖ్యమంత్రి రైతు వంచకుడని మండిపడ్డారు. కౌలు రైతుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఆత్మహత్యలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ "పవన్ కళ్యాణ్ ఆత్మహత్యలకు పాల్పడిన కౌలు రైతుల కుటుంబాలకు ధైర్యం నింపేందుకు, వారికి ఆర్థిక సాయం చేసేందుకు భరోసా యాత్ర చేస్తుంటే.. రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ తప్పులు ఎత్తి చూపుతుంటే వైసీపీ ప్రభుత్వానికి భయం మొదలయ్యింది. మూడేళ్ల పాలనలో ఎప్పుడూ గుర్తుకురాని కౌలు రైతుల సంక్షేమం, ఆత్మహత్యలు పవన్ కళ్యాణ్ పుణ్యమా అని ఇప్పుడు గుర్తుకొచ్చాయి. ఆఘమేఘాల మీద పరుగులు పెట్టి రూ.7 లక్షల పరిహారం ఇస్తామంటున్నారు. పవన్ కళ్యాణ్ కౌలు రైతు భరోసా యాత్రతో ఈ దున్నపోతు ప్రభుత్వంలో చలనం వచ్చింది. జనసేన యాత్రకు ముందు ఈ ప్రభుత్వం కనీసం పది మంది రైతులకు కూడా పరిహారం చెల్లించింది లేదు. వైసీపీ ప్రభుత్వానికి దమ్ముంటే ఈ మూడేళ్లలో కౌలు రైతుల ఆత్మహత్యల మీద శ్వేతపత్రం విడుదల చేయాలి. మూడేళ్లలో మూడు వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది? ఇది రైతు ద్రోహ ప్రభుత్వం.

**ఇది ఐరెన్ లెగ్ పాలన**

సిబిఐ దత్తపుత్రుడు జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు కుటుంబం కన్నీరు పెడుతోంది. ఐరన్ లెగ్ పాలనలో చేతి దాకా వచ్చిన పంట నోటికి అందకుండా పోతోంది. కోతలు కోసే సమయానికి అకాల వర్షాలు, తుఫానులతో పంటలు కొట్టుకుపోతున్నాయి. రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా కౌలు రైతులు ఉంటే అందులో 50 వేల మందికి కూడా రైతు భరోసా పథకం ఇవ్వలేదు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది 26 వేల మందికి, రెండో ఏడాది 35 వేల మందికి మాత్రమే కౌలు రైతు కార్డులు ఇచ్చారు. అదీ 11 నెలల పరిమితితో. ఈ ఏడాది ఎంత మందికి ఇచ్చారో తెలియదు. కౌలు రైతు కార్డు లేకపోతే పండించిన ధాన్యం ఎలా అమ్ముకోవాలి. కౌలు కార్డుల పేరు చెప్పి రైతుల్ని రైతు భరోసా కేంద్రాల చుట్టూ తిప్పుకుంటున్నారు. చివరికి మార్కెట్లో వైసీపీ నాయకులకు అమ్ముకునేలా కుట్రలు చేస్తున్నారు. రైతు భరోసా కేంద్రాలతో నిజంగా రైతుల ఇబ్బందులు తగ్గాయో? పెరిగాయో సమాధానం చెప్పాలి.

దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు పెట్టుబడి సాయం ఇస్తున్నామని చెబుతున్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో రూ. 12,500 ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 13,500 అన్నారు. కేంద్రం ఇచ్చే రూ. 6 వేలతో కలిపి రూ. 19,500 ఇవ్వాలి. రూ. 13,500 ఇచ్చి సరిపెడుతున్నారు. అందులో కేంద్ర సాయం తీసేస్తే మీరుస్తుంది కేవలం రూ. 7,000. దీన్ని పెట్టుబడి సాయం అంటారా? పెట్టుబడి మోసం అంటారా? మీరు ఇస్తానన్నది ఎంత? ఇస్తుంది ఎంత? మీ మ్యానిఫెస్టోలో పెట్టింది ఎంత? ఇప్పుడు ఇస్తుంది ఎంత? దీనికి వైసీపీ నేతలు సమాధానం చెప్పాలి?

**వైసీపీ పాలనలో రైతులకు దక్కిన మేలేమిటి?**

పవన్ కళ్యాణ్ కౌలు రైతుల కుటుంబాలను పరామర్శించి రూ. లక్ష ఆర్థిక సాయం చేయడంతో పాటు ఆ కుటుంబాల్లో చదువుకొంటున్న పిల్లల బాధ్యతలు తీసుకుంటామన్న గొప్ప నాయకుడు. ఆయన చేస్తున్న సాయానికి ఈ రాష్ట్రంలో రైతులంతా పవన్ కళ్యాణ్ని రైతు మిత్రుడు అంటున్నారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయని జగన్ రెడ్డిని రైతు వంచకుడు అంటున్నారు. దీని మీద వైసీపీ నాయకులు ఎందుకు స్పందించరు? దమ్ముంటే దీని మీద మాట్లాడండి. మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కౌలు కార్డుల పరిమితి 11 నెలలకు పరిమితం చేసింది వాస్తవం కాదా? ఎక్కడైనా కౌలు శిస్తు తగ్గించారా? ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చారా? డీజిల్ ధరలు, ట్రాక్టర్ల అద్దెలు పెరిగిపోయాయి. రైతులకు డీజిల్ మీద ఒక్క రూపాయి సబ్సిడీ ఇచ్చారా? ఎక్కడైనా రుణమాఫీ చేశారా? వడ్డీ మాఫీ చేశారా? వ్యవసాయ యంత్రాల ధరలు పెరిగిపోయాయి. ట్రాక్టర్లు గాని, వ్యవసాయ సామాగ్రి గాని మీ ప్రభుత్వం ఒక్క రైతుకు అయినా ఉచితంగా ఇచ్చిందా? ఈ రాష్ట్రంలో రైతాంగానికి వైసీపీ ప్రభుత్వం చేసిన మేలు ఒక్కటైనా ఉంటే చెప్పండి.

**కృష్ణా, గోదావరి అంటే అమ్మాయిల పేర్లు కాదు రాంబాబు**

పవన్ కళ్యాణ్ కౌలు రైతుల కష్టాల గురించి మాట్లాడితే ఈ పనికి మాలిన మంత్రులు ఆయన గురించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. జలవనరుల శాఖ మంత్రి జలవనరుల శాఖ అంటే స్విమింగ్ పూల్ శాఖ అనుకుంటున్నారు. అంబటి రాంబాబుకి పోలవరం ఎక్కడో, పులిచింతల ఎక్కడో తెలియట్లేదు. కృష్ణా, గోదావరి అంటే అమ్మాయిల పేర్లు అనుకుంటున్నారు. అవి అమ్మాయిల పేర్లు కాదు.. అవి నదులు. సంజన, సుకన్య కాదు. దయచేసి ఆ పేర్ల నుంచి బయటకు రావాలి. పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో తెలియని మీకు నీటిపారుదల మంత్రిత్వ శాఖ ఇవ్వడం ఏంటి? సంజనా-సుకన్య ప్రాజెక్ట్ అంటే అరగంటలో పూర్తి చేస్తాడేమో. పవన్ కళ్యాణ్ని తిట్టడం కోసం పెట్టారా? నీటిపారుదల శాఖ కోసం పెట్టారో చెప్పాలి. ఈయన గారు మళ్లీ సినిమాలు తీస్తారంట? తియ్యండి సీబీఐ దత్తపుత్రుడు.. బాత్రూమ్ లో బాబాయ్.. సంజనా సౌఖ్యమా.. మీరు ఇటువంటి సినిమాలు తీస్తే సూపర్ హిట్ అవుతాయి. నిర్మాత దొరక్కపోతే మేమంతా చందాలు వేసుకుని ఇస్తాం. మీ వాళ్లు బ్లాక్ టిక్కెట్లు అమ్ముకోవడానికి బాగా పనికొస్తాయి. పవన్ కళ్యాణ్కి కులాన్ని అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా దుర్మార్గమైన విషయం. మీ పనికి మాలిన మాటలు, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకోండి. శ్రీ పవన్ కళ్యాణ్ సమస్యల మీద మాట్లాడిన ప్రతిసారి ఆయనకు ఒక సామాజికవర్గాన్ని అంటగట్టే మాటలు మాట్లాడడం దుర్మార్గం. అలా మాట్లాడితే మీ మూతి పళ్లు ఊడతాయి. ఏం దామోదరం సంజీవయ్య పేరు ఒక జిల్లాకు పెట్టమన్నప్పుడు, ఆవిర్భావ సభ వేదికకు ఆయన పేరు పెట్టినప్పుడు మీరు పవన్ కళ్యాణ్ని దళిత పక్షపాతి అని ఎందుకు అనలేకపోయారు? జనసేన పార్టీ అన్ని వర్గాలకు చెందిన పార్టీ. ఒక కొత్త నాయకత్వానికి, కొత్త తరానికి అవకాశం ఇచ్చిన ఘనత పవన్ కళ్యాణ్ సొంతం.




**సీబీఐ దత్తపుత్రుడు అనడానికి ఆధారాలు ఉన్నాయి**

మీ నాయకుడిని సిబిఐ దత్తపుత్రుడు అని చెప్పడానికి రాష్ట్రంలో ప్రతి ఒక్కరి దగ్గర ఆధారాలు ఉన్నాయి. మీ నాయకుడి మీద 13 సిబిఐ కేసులు, మూడు ఈడీ కేసులు ఉన్నది వాస్తవం కాదా? 420 సెక్షన్ కేసులు ఉన్నది వాస్తవం కాదా? జైలుకు వెళ్లిన మాట వాస్తవం కాదా? జైల్లో షటిల్ ఆడుకున్న మాట వాస్తవం కాదా? ఇంత కన్నా సాక్ష్యాలు ఏం కావాలి? ఆయన వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీ పెట్టుకున్నారు. మీమీదున్నది దొంగ కేసులు అయితే 16 నెలలు జైల్లో ఎలా ఉంటారు? దీనికి సమాధానం చెప్పండి. ఇప్పుడు కొత్తగా సాక్షి పేపర్లో కౌలు రైతులకు డబ్బులు ఇచ్చామని చెబుతున్నారు. అంటే కౌలు రైతుల మరణాలు ఉన్నాయని ఒప్పుకున్నట్టే కదా? కౌలు రైతుల ఆత్మహత్యలు జరగబట్టే పవన్ కళ్యాణ్ యాత్ర చేపట్టి వారికి సాయం అందిస్తున్నారని ఒప్పుకున్నట్టేగా? సాక్షి పేపర్లో అదే వేస్తున్నారు. ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలి. టీడీపీ హయాంలో ఆత్మహత్యలు చేసుకున్న వారికి కూడా పరిహారం ఇస్తున్నామని చెబుతున్నారు. పవన్ కళ్యాణ్లా మీ సొంత డబ్బులు ఏమైనా ఇస్తున్నారా? మీరిస్తుంది ప్రజల సొమ్ము. ప్రజలు పన్నులు కట్టిన సొమ్ము.

**అవాస్తవాలు ప్రచారం చేస్తే ఊరుకోం.**

పవన్ కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చమని మాట్లాడిన ఒక్క మాటకే మీకు అధికారం పోయినంత భయం వచ్చేసింది. అందుకే ప్యాంట్లు తడుపుకుంటున్నారు. రాజకీయాల్లో పొత్తులు, ఎత్తులు ఎన్నికల సమయంలో మా అధ్యక్షులు నిర్ణయిస్తారు? మేం ఎలా పోటీ చేయాలో కూడా మీరే చెబుతారా? మీకు దమ్ముంటే రాష్ట్రంలో సాగుతున్న విధ్వంసకర పాలన గురించి మాట్లాడండి. రాష్ట్రానికి రాజధాని లేదు. ప్రత్యేక హోదా వస్తుందో రాదో తెలియదు. విభజన హామీల ఏమయ్యాయో తెలియదు. మహిళల మీద మానభంగాలు జరిగితే శిక్షలు వేయలేని ఈ ప్రభుత్వం పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడుతుందా? పవన్ కళ్యాణ్ మాటలతో వారి ప్రభుత్వం రాదని అర్థం అయ్యే ఇలా అవాకులు పేలుతున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని తెలంగాణకు తాకట్టు పెట్టిన జగన్ రెడ్డికి.. పక్క రాష్ట్రాలకు పెట్టుబడులు తరలిపోతుంటే చోద్యం చూస్తున్న ముఖ్యమంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలా? పెట్టుబడులు పక్క రాష్ట్రాలకు తరలివెళ్లిపోతుంటే సమాధానం చెప్పాలా? ప్రజల దృష్టిని మరల్చేందుకే పవన్ కళ్యాణ్ మీద ఆరోపణలు చేస్తున్నారు" అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి మోబినా, డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి కనకరావు, శిగినంశెట్టి రాము, జిల్లి రమేష్, జనసేన నాయకులు స్టాలిన్, అమ్మవారి ధార్మిక సేవ మండలి సభ్యులు పవన్ సాయి శర్మ తదితరులు పాల్గొన్నారు.

---

## జనసేనపార్టీ బలోపేతమే లక్ష్యంగా మండల కమిటీ ఎన్నిక

అరకు, (జనస్వరం) : అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు నియోజక వర్గంలో జనసేనపార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ భవిష్యత్ కార్యాచరణ కోసం నియోజకవర్గ సమన్వయ కమిటీ, మండల అధ్యక్షులు అరకు పార్లమెంట్ ఇంచార్జి డా. వంపురు గంగులయ్య ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకున్నారు. పలుకీలక అంశాలు చర్చించి పార్టీ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేయడానికి కమిటీలు వేసినట్టు తెలిపారు. నియోజకవర్గంలో 13 మందితో సమన్వయ కమిటీ ఆరుగురుతో కూడిన ఆరు మండలాల మండల కమిటీలు వేశారు. రానున్న రోజుల్లో గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం చేయుటకు క్షేత్రస్థాయిలో పార్టీ సిద్ధాంతాలు, పార్టీ ఆశయాలు ప్రజల్లో తీసుకుళ్లి రానున్న ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ని ముఖ్యమంత్రిగా చూడా లని నిర్ణయించి కమిటీ సభ్యులందరు క్షేత్రస్థాయిలో పని చేయాలని నియోజా వర్గం సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు కమిటీ ఎన్నుకున్నరని గంగులయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు మాదాల శ్రీరాములు, కొనెడి లక్ష్మణ్ రావు, దూరియా సాయిబాబా, బంగారు రామదాసు, ముల్లంగి శ్రీనివాస్, ప్రవీణ్, నవీన్, సురకత్తి రాంబాబు, మజ్జి కృష్ణం రాజు, కిల్లో బాబురావు, శెట్టి ఆనంద్, గంపరాయి జవహర్, గొల్లోరి సతీష్ కుమార్ నియోజకవర్గ సమన్వయ కమిటీలగా ప్రకటించగా, మండల కమిటీలుగా 6 మండలాలకు గాను అల్లంగి రామ కృష్ణ, చిత్తం మురళి, కొనెడి చిన్నారావు, సుధీర్, పవన్ కుమార్, శ్రావణ్ కుమార్ ను పార్టీ మండల కమిటీలుగా ప్రకటించారు.



## జనసేనపార్టీ బలోపేతం లక్ష్యంగా పని చేస్తాను

**అరకు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు సాయిబాబా దురియా**

అరకు, (జనస్వరం) : అల్లూరి సీతారామ రాజు జిల్లా అరకు నియోజకవర్గములో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం లక్ష్యంగా పని చేస్తానని, పార్టీ నన్ను నమ్మి, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులుగా బాధ్యత అప్పజెప్పిన సందర్భంగాను పార్టీకి మనస్ఫూర్తిగా విప్లవ అభినందనలు తెలియజేస్తున్నానని నూతనంగా ఎన్నికైన సాయిబాబా దురియా తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2024లో జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ని ముఖ్యమంత్రిగా చేయాలనే లక్ష్యంతో జనసేన పార్టీ బలోపేత లక్ష్యంతో, జనసేన పార్టీ సిద్ధాంతాలు, విధివిధానాలు క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్ళి పార్టీ నిర్మాణాలు మరింత బలాన్ని చేకూర్చే విధంగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. నియోజకవర్గంలో ఆరు మండలాల్లో ప్రతి పంచాయతీ గ్రామాలలో సమన్వయ కమిటీలు ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, సమస్యలను వెలికి తీస్తూ ఆయా సమస్యల పరిష్కారం కోసం అందరి సహకారంతో ఎనలేని పోరాటం చేసేందుకై, సమస్యలు పరిష్కారం అయినంత వరకు నిత్యం పోరాటాలు చేస్తూనే ఉంటామని తెలిపారు. జనసేన పార్టీ నియోజకవర్గ ప్రజలకు, గిరిజన రైతులకు, విద్యార్థులకు, ఉద్యోగస్తులకు ఎల్లవేళల అండదండగా ఉంటానని తెలిపారు. ఏదేమైనప్పటికీ పార్టీ బలోపేతం లక్ష్యంగా, ప్రజల సమస్య పరిష్కారం లక్ష్యంగా ముందుకు తీసుకెళ్లేందుకు అలానే పార్టీ విషయాలో ప్రతి జనసైనికులతో పంచుకుంటానని తెలిపారు. ముఖ్యంగా పార్టీ విధి విధానాలుకు కట్టుబడుతో ప్రతి ఒక్క జన సైనికులతో సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గంలో బలమైన జనసేన ఆయుధంగా అందరూ తయారయ్యే దిశగా లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. భవిష్యత్తులో కూడా పార్టీ సూచించిన మేరకు పార్టీ విషయాల్లో కట్టుబడుతూ పార్టీలో ఏమి ఆశించకుండా అవసరమైతే ఒక జనసైనికుడుగా పని చేయుటకు ఎప్పుడు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని నియోజకవర్గంలో సైన్యాన్ని తయారు చేయడం లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. ఏది ఏమైనప్పటికీ పార్టీ నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించారు. బాధ్యతను సమర్థవంతంగా నమ్మకంతోనే కష్టాలు వచ్చినా, నష్టం వచ్చినా పార్టీలో ఉండి నమ్మకంతో పని చేస్తానని తెలిపారు. పార్టీలో వ్యక్తిగత విమర్శలు వచ్చినప్పటికీ వాటిపై పట్టించుకోకుండా పార్టీ బలోపేతం లక్ష్యంగా పని చేస్తానని ఏమైనా అంతర్గత విభేదాలు మనకు మనకు వచ్చినప్పుడు సరిదిద్దుకుంటూ అవసరమైనప్పుడు పార్టీని సంప్రదించే దిశగా ముందడుగు వేస్తానని తెలిపారు.



## మూగజీవులకు దాహం తీరుస్తున్న గుడివాడ పట్టణ జనసైనికులు

**గుడివాడ, (జనస్వరం) :** కృష్ణాజిల్లా గుడివాడ పట్టణ జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో అనేక చోట్ల మూగజీవులకు నీటి కుండీలను గుడివాడ పట్టణ జనసైనికులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలతో ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ స్ఫూర్తితో పట్టణంలో ప్రజలకు చలివేంద్రాలుతో పాటు మూగజీవులకు నీటి కుండీలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. దయచేసి ప్రజలు మీ ఇంటి పరిసర ప్రాంతాలలో మూగజీవాలకు పక్షులకు నీరుని అందించాలని కోరారు. జీవితమంటే జననం మరణం కాదని సమాజానికి పది మందికి ఉపయోగపడినప్పుడే ఆ జీవితానికి పరమార్థం అని తెలియజేశారు. మా పార్టీ అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యలను గుర్తించి సమస్యల మీద పోరాటం చేస్తున్నామని, సేవే మార్గం - ప్రేమే లక్ష్యం అని ప్రజలతో మమేకమై ఉంటున్నామని గుడివాడ పట్టణ ప్రజలు నిండు మనసుతో అందరినీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ కరీం, చరణ్, అయ్యప్ప, జగదీష్, మెకానిక్ మూర్తి, చింత దుర్గా రామకృష్ణ, జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులు కూనపరెడ్డి రాజారావుకు పరామర్శ

**కైకలూరు, (జనస్వరం) :** కృష్ణా జిల్లా, కైకలూరు నియోజకవర్గం, ముదినేపల్లి మండలం, కొమ్మరు గ్రామ వాస్తవ్యులు ముదినేపల్లి మండల జనసేన నాయకులు కూనపరెడ్డి రాజా రావు తండ్రి కూనపరెడ్డి హరి దాసు ఈ నెల 27వ తారీఖున స్వర్గీయులయ్యారు. హరి దాసు కుటుంబాన్ని కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రేడ్డి రామకృష్ణ(రామ్), ముదినేపల్లి మండలం విచ్చేసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రామ్ హరిదాసు చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం రామకృష్ణ మాట్లడుతూ గ్రామ పెద్దలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ తనదైన శైలిలో పేరు పొందిన వ్యక్తి మన నుండి దూరం కావటం చాలా బాధాకరమని అయన ఆత్మకు శాంతిచేకూరాలి అని ప్రార్థించారు. బండ్రేడ్డి రామ్ వెంట ముదినేపల్లి మండల అధ్యక్షులు వీరంకి వెంకయ్య, కృష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి వేల్పూరి నానాజీ, కృష్ణా జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ సభ్యులు చెన్నంశెట్టి చక్రపాణి, ముదినేపల్లి మండల జనసేన నాయకులు మోటేపల్లి హనుమా, పోకల కృష్ణ, కృష్ణా జిల్లా బీజేపీ యువ మోర్చా నాయకులు కోటప్రోలు కృష్ణా, అంబుల భరత్, కొత్తపల్లి జనసైనికులు పాశం శ్రీను, సుదాబత్తుల సాయిష్, బోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్ని హరిదాసు చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.

## ఆరెకటిక జాతికి మోసం చేసిన సీఎం



**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర సంయుక్త కార్యదర్శి సాబిన్ కార్ నరేష్ కటిక్ మాట్లాడుతూ ఆరెకటిక జాతి కి మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరెకటిక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అందులో నిజమైన ఆరెకటిక కుల సభ్యులకి కాకుండా మా కులానికి సంబంధం లేని వ్యక్తులకి చైర్మన్గా డైరెక్టర్గా ఏ విధంగా నియమిస్తారని, మీ పార్టీ కార్యకర్తలు అయితే మాత్రం మ కులాన్ని అవమానిస్తార ఆంధ్రప్రదేశ్ లో దాదాపుగా 7 లక్షల జనాభా కలిగిన మేము ప్రభుత్వం కుల జన గణాలు చేయకుండా ప్రభుత్వ లెక్కల ప్రకారం 30 వేల జనాభా అని ప్రకటించిన మీరు కేవలం 30 వేల జనాభా కలిగిన ఆరెకటిక జాతిని గుర్తించకపోవడం ప్రభుత్వం బీసీ కులాల మీద మీ ప్రభుత్వానికి అవగాహన లేకపోవడమనన్నిలేక మీరు నియమించిన బీసీ మంత్రికి కులాల మీద అవగాహన లేకపోవడమా? లేకపోతే మీ ఇంటిలి జెన్స్ వ్యవస్థ అసమర్థత? అని, ఆరెకటిక జాతి మొత్తం తరలివచ్చి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లి మీ సలహా దారునికి వివరించమని, కాని పట్టించుకోలేదనీ, మీ పార్టీ కార్యాలయంలో నవరత్నాల ఎగ్జిక్యూటివ్ నెంబర్ మీ కులం ఒకప్పుడు ఎక్కడుంది ? ఇప్పుడు గుర్తించి ఇచ్చిన పదవులు తోనే సంతోషించండని, అంతేకానీ ఎదురు సమాధానం చెప్పకూడదని అవమానించే విధంగా మాట్లాడారు అంటే మా కులం పై మీ ప్రభుత్వానికి అంత చిన్న చూపు ఉందాఅని, జగన్మోహన్ రెడ్డి గారి మాట్లాడితే బీసీలు బ్యాక్వర్డ్ క్లాస్ కాదు బ్యాక్ బోన్ అని చాలా సందర్భాల్లో మాట్లాడుతున్నారని, ఇది ఎంతవరకు న్యాయం ముఖ్యమంత్రి గారు తెలియజేయాల్సిందిగా కోరుతున్నామని, ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో మా జాతి మొత్తం వ్యతిరేకంగా పనిచేస్తుందాని హెచ్చరించారు.

# జనసేన నిరంతర పోరాటంతోనే ముసాఫిర్ ఖానా ప్రారంభోత్సవం

- **ముస్లిం మైనార్టీల అభివృద్ధి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన వైఎస్ జగన్ ప్రభుత్వం.**
- **ముసాఫిర్ ఖానా వక్ఫ్ బోర్డ్ ఆధీనంలోనే ఉంచి పేద ముస్లిం లకు 5 వేలకు అద్దెకు ఇవ్వాలి వీఎంసీ నిర్వహణ వద్దు.**
- **హజ్ హౌస్ పశ్చిమంలో నిర్మించాలి.**
- **ఎమ్మెల్యే వెల్లంపల్లి బినామీల చేతిలో ఉన్న గాలిబ్ సాహెబ్ దర్గా భూములను కాపాడాలి.**
- **నిరసన తెలియ జేయనియకుండా పోలీసులు అడుగడుగునా అడ్డుతగలడం ప్రభుత్వ నియంతృత్వానికి నిదర్శనం.**
- **ముస్లింల సమస్యలపై మాట్లాడితే పోలీసులు గృహనిర్బంధం చేస్తారా**
- **వెల్లంపల్లి ఊసరవెల్లి రాజకీయాలు సీఎం జగన్ గ్రహించాలి.**
- **జలీల్ ఖాన్ కు ముసాఫిర్ ఖానా పై మాట్లాడే నైతిక అర్హత లేదు.**




**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయవాడ నగర అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద ముస్లిం మైనార్టీల సబ్ ప్లాన్ సక్రమంగా అమలు చేయాలని ముసాఫిర్ ఖానా వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ఉంచి పేద ముస్లిం లకు 5 వేలకు అద్దెకు ఇవ్వాలని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ వద్దని ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అనుమతి లేదని పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం వద్ద మహేష్ ను మరియు జనసేన పార్టీ నాయకులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ముస్లింల సమస్యల పరిష్కారం ఉద్యమిస్తుంటే ప్రభుత్వం పోలీసుల ద్వారా అడ్డుకోవడం దుర్మార్గమన్నారు, ముస్లిం మైనార్టీల అభివృద్ధి సంక్షేమం పట్ల నిజంగా ముఖ్యమంత్రి జగన్కి చిత్తశుద్ధి ఉంటే ముస్లిం సబ్ ప్లాన్ ను సక్రమంగా అమలు చేయాలని, ముసాఫిర్ ఖానా ను వక్ఫ్ బోర్డ్ ఆధీనంలోనే ఉంచి పేద ముస్లిం లకు ఐదువేలకే అద్దెకు ఇస్తామని, హజ్ హౌస్ ను తిరిగి పశ్చిమ నియోజకవర్గం లోనే నిర్మిస్తామని గాలిబ్ షాహిద్ దర్గాకు చెందిన విలువైన భూములు ఎమ్మెల్యే వెల్లంపల్లి బినామీల నుంచి విడిపించును తర్వాతనే సీఎం జగన్ మోహన్ రెడ్డి పశ్చిమ నియోజకవర్గంలో కాలు పెట్టాలని డిమాండ్ చేశారు. జగన్ పాలనలో ముస్లింల అభివృద్ధి సంక్షేమం కుంటుపడిందని అందుకు అనేక ఉదాహరణలున్నాయని, వాటిలో ప్రధానంగా పేద ముస్లిం ఆడపిల్లల వివాహ సమయంలో లక్ష రూపాయల ఆర్థిక సహాయం అంశాన్ని గాలికొదిలేశారని, ముస్లిం కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే ఐదు లక్షల రూపాయల పరిహారం చెల్లింపు పూర్తిగా విస్మరించారని, మక్కా యాత్రకు ఆర్థిక సాయం అందించే విషయాన్ని మరచిపోయారని, వక్ఫ్ బోర్డ్, ముస్లిం మైనార్టీల ఆస్తులను రీ సర్వే చేయించి డిజిటలైజేషన్ చేయించే అంశాన్ని మరచి కబ్జాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, మైనారిటీల స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ పథకాలను నిలుపుదల చేశారని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి సంక్షేమం పూర్తిగా కుంటుపడిందని ఇటువంటి ప్రభుత్వాన్ని మైనారిటీల వ్యతిరేక ప్రభుత్వామన్నారు, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ తన బినామీలతో వందల కోట్ల విలువైన గాలిబ్ సాహెబ్ దర్గా భూములు కబ్జా చేశారని వెల్లంపల్లి చెరలో ఉన్న దర్గా భూములను సీఎం జగన్మోహన్ రెడ్డి విడుదల చేయించాలని, లేని పక్షంలో సీఎం జగన్ కబ్జాలను ప్రోత్సహించినట్లు అవుతుందని, అదేవిధంగా వెల్లంపల్లి ఊసరవెల్లి రాజకీయాలను సీఎం గ్రహించాలని, ఎందుకంటే వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ కాజా తాను చైర్మన్ కావాలని సీఎం జగన్పై కేసులు వేసి నేడు స్వాగత బ్యానర్ల కట్టడం ఊసరవెల్లి రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం కాదా అని, ఇటువంటి వ్యక్తుల్ని ప్రోత్సహిస్తున్న వెల్లంపల్లి నిజస్వరూపాన్ని ప్రజలు సీఎం గ్రహించాలన్నారు, మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ మూడు సంవత్సరాల నుంచి నిద్రపోయి మూడు రోజుల కిందటే నిద్ర లేచారని, ముసాఫిర్ ఖానా గురించి మాట్లాడే నైతిక అర్హత ఆయనకు లేదని, ముసాఫిర్ ఖానా ను అడ్డంపెట్టుకుని ఇల్లు కట్టుకున్న జలీల్ ఖాన్ ముసాఫిర్ ఖానా గురించి మాట్లాడటం చాలా హాస్యాస్పదంగా ఉందని, ఈ అంశంపై జలీల్ ఖాన్ ను చూసి ముస్లిం మైనార్టీలు నవ్వుకుంటున్నారని, పశ్చిమ నియోజకవర్గంలో మూడు సంవత్సరాల నుంచి ముస్లిం మైనార్టీ లపై పోరాడుతున్నది కేవలం జనసేన పార్టీ మాత్రమేనని నేడు జనసేన పార్టీ నిరంతరం పోరాటం వల్ల మాత్రమే ముసాఫిర్ ఖానా ప్రారంభోత్సవానికి నోచుకుంటుందని, గతంలో అనేక మార్లు ముసఫిరానను సందర్శించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు, ప్రభుత్వానికి తెలియజేసి పేద ముస్లిం లకు ఉపయోగపడే విధంగా ప్రారంభించాలని డిమాండ్ చేసిన ఏకైక పార్టీ జనసేన పార్టీ మాత్రమేనని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సయ్యద్. మోబినా, సయ్యద్ అబ్దుల్ నజీబ్, షేక్. నూర్, డివిజన్ అధ్యక్షులు మల్లెపు విజయలక్ష్మి వేంపల్లి.గౌరీ, కొరగంజి. రమణ,బత్తుల. వెంక టేష్, నల్లబెల్లి.కనకారవు, పొట్నూరి.శ్రీను, శిగినంశెట్టి రాము, జల్లి రమేష్, రెడ్డిపల్లి గంగాధర్, సోమి, మహేష్, ఆకుల రవి కుమార్,కంది రాజ, ఏలూరు సాయి శరత్,బొమ్ము రాంబాబు, నగర కమి టీ సభ్యులు గన్ను శంకర్, సానివరపు. శివ, వేవిన నాగరాజు, స్టాలిన్ శంకర్, కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు, ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

## నారాయణ స్వామి నమ్మక ద్రోహి, రెడ్ల ద్వేషి !

### జనసేన నాయకులు యుగంధర్ పొన్న

**జి డి నెల్లూరు, (జనస్వరం) :** ఉప ముఖ్యమంత్రి కె నారాయణ స్వామి నమ్మక ద్రోహి, రెడ్ల ద్వేషని జి డి నెల్లూరు నియోజక వర్గం జనసేన ఇంఛార్జి పొన్నా యుగంధర్ తీవ్రమైన ఆరోపణలు చేశారు. నియోజకవర్గంలో రెడ్ల వర్గ పోరు వల్ల తాను ఓడిపోవలసి వస్తుందని మొసలి కన్నీరు కారుస్తున్న స్వామి అందుకు కారకులు తానేనని గుర్తించాలన్నారు. తొలి నుంచి ఆయనకు రెడ్లంటే పడదని చెప్పారు. వారి వల్ల లాభం పొంది వారికే ద్రోహం చేయడం ఆయనకు అలవాటు అన్నారు. తాను రాజకీయంగా ఎదగడానికి కారకుడైన రెడ్డివారి రాజమన్నార్ రెడ్డి జయంతి, వర్థంతిని కూడా మరచి పోయిన మిత్ర ద్రోహి అన్నారు. తనను సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్యేగా చేసిన మాజీ మంత్రి చెంగా రెడ్డిని మర్యాద పూర్వకంగా కూడా కలవడం లేదన్నారు. పచ్చికాపల్లంలో మహాభారతం పేరుతో రెడ్లు, దళితుల మధ్య గొడవలు పెట్టారని విమర్శించారు. కార్వేటిన గరం మండలానికి చెందిన పి. ధనంజయ రెడ్డి, బండి జగదీష్ స్వామి గెలుపు కోసం లక్షలు ఖర్చు చేశారని తెలిపారు. అయితే ఆయన అధికారం చేపట్టిన తరువాత వారిని పక్కన బెట్టి డబ్బు కోసం కొత్తవారిని చేరదీసి పనులు చేస్తున్నారని ఆరోపించారు. వెదురుకుప్పంలో పార్టీకి తొలి నుంచి సేవలు అందించిన పేట ధనంజయ రెడ్డిని కాదని సఫర్యలు చేసిన వారికి పదవులు కట్ట బెట్టారని దుయ్య పట్టారు. పెనుమూరులో ప్రభుత్వ సలహాదారు ఎం జ్ఞానేంద్ర రెడ్డికి పోటీగా టిడిపి నుంచి వచ్చిన పి.కృష్ణా రెడ్డిని తయారు చేస్తున్నారని తెలిపారు. జి డి నెల్లూరులో బాబు రెడ్డిని, ఆయన వర్గీయులను అణచి వేశారని చెప్పారు. దీని వల్ల కొందరు రెడ్లు తమ అస్తిత్వం కాపాడుకోవడానికి వర్గాలు ఏర్పరచు కుంటున్నారని వివరించారు. గతంలో ఇక్కడ అధికారంలో ఉన్న మాజీ మంత్రులు డాక్టర్ గుమ్మడి కుతూహలమ్మ, గాలి ముద్దుకృష్ణమ నాయుడు రెడ్లతో పాటు అన్ని వర్గాలను కలుపుకుని పనిచేశారని గుర్తు చేశారు. నారాయణ స్వామికి మంత్రి పదవి రాకపోయి వుంటే జగన్ మోహన్ రెడ్డిపైన కూడా విమర్శలు చేసే వారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తాను జనసేన టిక్కెట్టుపై పోటీ చేసి స్వామిపై భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని యుగంధర్ ధీమా వ్యక్తం చేశారు.

## ఘర్షణలో గాయపడ్డ వారిని పరామర్శ



**ఆమదాలవలస, (జనస్వరం) :** ఆమదాలవలస నియోజకవర్గం, సరుబుజ్జిలి మండలం, పెద్దమతలబు పేట గ్రామంలో ఇరువర్గాలు మధ్య మాటలు యుద్ధం కొనసాగిస్తూ ఈ గురువారం ఒకరిపై ఒకరు దాడులు చేసుకోగా ఇరు వర్గాలకు తీవ్రంగా గాయాలయ్యాయి రిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న వారిని ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పేడాడ.రామ్మోహన్ రావు పరామర్శించారు. సరుబుజ్జిలి మండల జెడ్పీటీసీ అభ్యర్థి పైడి.మురళీ మోహన్, మండల నాయకులు జనార్దన్, గోవర్ధన్, భాస్కర్ జగదీష్, అప్పలనాయుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో అభివృద్ధి కేటీఆర్ కాదు ముందు మాకు చూపించాలి

**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యంమని, ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి శూన్యం అయింది ఎక్కడన్నా ఒక ఇటుక మీద ఇటుక పెట్టి నిర్మాణం చేశారా ముందు దీనికి సమాధానం చెప్పాలని, రాష్ట్రంలో పెట్టుబడి పెట్టె వారే లేరని ఆంధ్రప్రదేశ్లో ఉన్న పెట్టుబడిదారులతో ఇతర రాష్ట్రాలకు తరలిపోవడం వాస్తవం కాదని, అభివృద్ధి అంటే రాజధాని అమరావతిని నిర్వీర్యం చేయడమా అని, వైయస్సార్ సిపి నాయకులుకు దమ్ముంటే విజయవాడ నగరంలో అభివృద్ధి కేటీఆర్ కాదు ముందు మాకు చూపించాలి అని.మహేష్ సవాల్ విసిరారు, పదిహేను రోజుల నుంచి విజయవాడ నగరంలో మంచినీళ్లు బదులు రంగుమారిన నీరు వస్తుంటే ఏం చర్యలు తీసుకున్నారని, ప్రభుత్వం 600 కోట్ల రూపాయలు విఎంసికి ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదని, ఐదు నిమిషాలకు ఒకసారి ట్రాఫిక్ జామ్ అయిపోతుంటే వాటిపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని, మీ దృష్టిలో అభివృద్ధి అంటే ప్రభుత్వ ఆసుపత్రిలోనే మతిస్థిమితం లేని యువతిపై అత్యాచారం చేయడం అని, చెత్త డంపింగ్ యార్డ్ కాలి పోతున్న పట్టించుకోకపోవడమని, కొండ ప్రాంతాల కోసం 50 లక్షలు మాత్రమే ఇవ్వడం అభివృద్ధ ? అని, ఎక్కడపడితే అక్కడ నగరంలో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే వాటిని అభివృద్ధి అంటారా అని?, గుంతలు పడ్డ రోడ్ల మరమ్మతులు నోచుకోలేదని తెలిపారు.